## వన్నెరెడ్డి సంఘం భవన నిర్మాణానికి మంత్రి రోజా భూమి పూజ



పుత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త :
రూరల్ మండలంలోని నేసనూరు పంచాయతీ పరిధిలో ఆదివారం వన్నె రెడ్డి సంఘం కమ్యూనిటీ భవనం, కల్యాణమండపం నిర్మాణానికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా భవన నిర్మాణానికి 1.04 ఎకరా స్థలాన్ని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మంజూరు చేశారని తెలిపారు. వన్నె రెడ్డి కులస్తుల సంక్షేమానికి వైసిపి ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. కార్యక్రమంలో నగరి నియోజకవర్గంలోని వన్నె రెడ్డి కుల సంఘాల నాయకులు, వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




## ఇదీ నా పూర్వజన్మసుకృతం

### అయోధ్యరామమందిరంలో భూమన



తిరుమల, జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:
మరో హిందూపుణ్యక్షేత్రం అయోధ్య లోని శ్రీరామమందిరం ప్రారంభోత్స వంలో పాల్గొనే అదృష్టం దక్కడం పూర్వజన్మసుకృతమని టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం అయోధ్యలో ఆయన ఎర్రటి దుస్తులు ధరించి నుదుటిన శ్రీరామనామం, నామాలతో సాంప్రదాయ బద్ధంగా అయోధ్య ఆలయాన్ని ఆదివారం సందర్శించారు. ఆలయ నిర్వాహకులతో మాట్లాడారు.

# పార్టీ గీత దాటితే వేటు తప్పదు

**- మార్పులు ఉండే చోటే ప్రకటిస్తాం.. అన్నిచోట్లా మార్చడం లేదు- సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్యే**

**- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, ఎంపీ విజయసాయిరెడ్డి**



నాయుడుపేట పట్టణంలో సామాజిక సాధికార యాత్ర

నాయుడుపేట, జనవరి 21 ప్రభాతవార్త
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో నాయకులు అందరూ పార్టీ అధినేత నిర్ణయాలను గౌరవించి పనిచేయాలని, అలా కాదని వ్యతిరేకంగా పనిచేస్తే కఠిన చర్యలు ఉంటాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలోని నాయుడుపేట పట్టణం పిచ్చిరెడ్డితోపు ప్రాంతంలో సామాజిక సాధికార యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో నడిపించుకోవడానికి మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్నారు. సంజీవయ్యను సూళ్లూరుపేట అభ్యర్థిగా పార్టీ అధినేత, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారని, దీన్ని పార్టీ నాయకులంతా గౌరవించాలని కోరారు. గిరిరెడ్డి మాటలు విని క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరించే నేతలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అసమ్మతి నాయకులకు షోకాజ్ నోటీసులు పంపామని, వారు వివరణ ఇచ్చారని తెలిపారు. కొందరు సమావేశాలు పెట్టుకొని ఏదో అభ్యర్థిని మారుస్తారని భావిస్తున్నారని, ఇదంతా పార్టీ అధిష్టానానికి తెలుసని అన్నారు. పార్టీలో ఎంత గొప్ప వ్యక్తి అయినా, ఎంత ఉన్నత స్థాయిలో ఉన్నా కూడా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాల్సిందే అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కటి కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయిస్తారని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అందరూ నడుచుకోవాల్సిందే అన్నారు. కొందరు ఇంకా ప్రకటించలేదు కదా అని భావిస్తున్నారని అన్నారు. దీనిపై తాను మళ్లీ మళ్లీ చెప్తున్నాను, ఎక్కడైతే అభ్యర్థులను మారుస్తారో అక్కడే ప్రకటిస్తారని అన్నారు. మిగతా చోట్ల పాత అభ్యర్థులను కంటిన్యూ చేస్తారని స్పష్టం చేశారు. ఆయన వెంట ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, గూడూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మేరిగ మురళీధర్, ఎన్‌డిసిసిబి ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

## వైకాపా ఎస్సీ నియోజకవర్గాల్లో రాజకీయం

**ఇద్దరు ఎమ్మెల్యేలకు ఎంపీ అభ్యర్థులుగా ప్రమోషన్**

**ఇద్దరు ఎంపీలకు ఎమ్మెల్యే అభ్యర్థులుగా డిమోషన్ - ఒక ఎమ్మెల్యే అడ్రస్ గల్లంతు**

చిత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త:
పూర్వపు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అధికార వైకాపా ఎస్సీ పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థులను తారుమారు చేసి ప్రయోగం చేస్తోంది. ఇప్పటికే జిల్లాలోని రెండు ఎస్సీ అసెంబ్లీ స్థానాల నుండి ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న వారిని ఎంపీ అభ్యర్థులుగా ఖరారు చేసింది. అలాగే రెండు ఎస్సీ పార్లమెంటు స్థానాల్లో ఎంపీలుగా వున్న ఇద్దరిని ఎమ్మెల్యే అభ్యర్థులుగా డిమోషన్ చేసింది. అలాగే ఒక ఎస్సీ నియోజకవర్గంలో ప్రస్తుతం ఎమ్మెల్యేగా వున్న ఆయన అడ్రస్‌ను గల్లంతు చేసి మరొకరికి అక్కడి నుండి పోటీ చేసే అవకాశం కల్పించింది. పూర్వపు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చిత్తూరు, తిరుపతి పార్లమెంటు స్థానాలు ఎస్సీలకు రిజర్వ్ కాగా సత్యవేడు, గంగాధరనెల్లూరు, సత్యవేడు అసెంబ్లీ స్థానాలు ఎస్సీ అభ్యర్థులకు రిజర్వ్ అయ్యాయి. తిరుపతి ఎంపీగా డాక్టర్ గురుమూర్తి, చిత్తూరు ఎంపీగా రెడ్డప్పలు ప్రస్తుతం అధికార వైకాపా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అలాగే సత్యవేడు నుండి ఎమ్మెల్యేగా ఆదిమూలం, గంగాధరనెల్లూరు నుండి డిప్యూటీ సిఎం నారాయణస్వామి, పూతలపట్టు నుండి ఎమ్మెల్యే ఎంఎస్ బాబులు ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాష్ట్రంలో 2024 ఎన్నికల అనంతరం మరోసారి అధికారంలోకి రావాలని వ్యూహాలు రచించి అమలు చేస్తున్న అధికార వైకాపా ఎస్సీ నియోజకవర్గాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు, ఎమ్మెల్యేలను తారుమారు చేయడంతో పాటు పూతలపట్టు ఎమ్మెల్యేగా ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు ఈ సారి ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థిత్వంను నిరాకరించింది. పూతలపట్టు నుండి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌ను వైకాపా అధిష్టానం ఇప్పటికే నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జ్‌గా నియమించింది. గంగాధరనెల్లూరు అసెంబ్లీ స్థానం నుండి ప్రస్తుతం డిప్యూటీ సిఎం నారాయణస్వామి ప్రాతినిధ్యం వహిస్తుండగా ఆయన పేరును ప్రస్తుతం జరుగనున్న ఎన్నికల్లో మళ్లీ ఖరారు చేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే నియోజకవర్గంలో డిప్యూటీ సిఎం నారాయణస్వామి వ్యతిరేక వర్గం ఆయన అభ్యర్థిత్వంను ఎట్టి పరిస్థితుల్లోను అంగీకరించేది లేదని వైకాపా అధిష్టానంకు అల్టిమేటం జారీ చేయడంతో పునరాలోచించిన పార్టీ అధిష్టానం ఆయనకు చిత్తూరు ఎంపీ అభ్యర్థిగా ఖరారు చేసింది. జిడినెల్లూరు నియోజకవర్గంలో డిప్యూటీ సిఎం నారాయణస్వామిపై పార్టీలోని ఓ వర్గం నాయకులు, కార్యకర్తల్లోని వ్యతిరేకత ప్రస్తుతం చిత్తూరు ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న రెడ్డప్పపై పడింది. చిత్తూరు ఎంపీ అభ్యర్థిగా మరోసారి పోటీ చేయడానికి అప్పటి వరకు పార్టీ అధిష్టానం రెడ్డప్ప పేరును ఖరారు చేసినట్లు తెలిసింది. అయితే డిప్యూటీ సిఎం నారాయణస్వామిపై పార్టీలోని ఓ వర్గం వ్యతిరేకంగా రోడ్డెక్కడంతో చివరి నిముషంలో పార్టీ అధిష్టానం జిడినెల్లూరు నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి ప్రస్తుత ఎంపీ రెడ్డప్ప పేరును ఖరారు చేసింది. జిడినెల్లూరు నుండి మరోసారి పోటీ చేయడానికి డిప్యూటీ సిఎం నారాయణస్వామికి ఆర్థిక అండ పుష్కలంగా వుండటంతో ఆయన ప్రస్తుతం పార్టీ అధిష్టానం అధికారికంగా పేర్లు ఖరారు చేసినప్పటికీ ఇక్కడి నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి పోటీ చేయడానికి తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే సత్యవేడు నుండి ప్రస్తుతం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఆదిమూలంపై స్థానికంగా వ్యతిరేకత వ్యక్తం అవుతుండటంతో పార్టీ అధిష్టానం ఈ స్థానం నుండి పోటీ చేయడానికి తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి పేరును ఖరారు చేసింది. అలాగే ప్రస్తుతం సత్యవేడు ఎమ్మెల్యేగా విధులు నిర్వహిస్తున్న ఆదిమూలంను తిరుపతి ఎంపీ అభ్యర్థిగా వైకాపా అధిష్టానం ఖరారు చేసింది. జిల్లాలోని ఎస్సీ ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లో వైకాపా అధిష్టానం చేపట్టిన తారుమారు చర్యలు 2024 ఎన్నికల్లో అధికార వైకాపాకు ఏ మేరకు లబ్ధి చేకూరుతుందో వేచి చూడాల్సి వుంది.

## వెంకన్నసేవలో శ్రియ



తిరుమల, జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:
సినీనటి శ్రియ కుటుంబంతో కలసి ఆదివారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయం వెలుపల ఆమెను చూడటానికి, సెల్ఫీకోసం అభిమానులు ఉత్సాహం చూపారు.

## భక్తుల నుంచి పూజలందుకొన్న గంగమ్మ



బోయకొండ(చౌడేపల్లి), జనవరి 21 ప్రభాతవార్త
శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. కొండదినం కావడంతో వేదపండితులు, అర్చకులచే ఉదయాన్నే అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. ఛైర్మన్ నాగరాజరెడ్డి, ఇఓ చంద్రమౌళిలు భక్తులకు ఎలాంటి ఆటంకం కల్గించకుండా సులభ దర్శనం అయ్యేలా చర్యలు తీసుకొన్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది సేవలందించారు.

# క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- జిల్లా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2024 ప్రారంభించిన ఎస్పీ**



బెలూన్లు ఎగురవేసి జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ రిశాంత్‌రెడ్డి.

చిత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త:
నిత్యం విధుల నిర్వహణలో సతమతమయ్యే పోలీసు సిబ్బందికి మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కల్పించడంతో పాటు వారిలో నిఘూడమైన క్రీడా నైపుణ్యంను వెలికి తీయడానికి జిల్లా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ఉపయోగపడుతుందని ఎస్పీ రిశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా పోలీసు మైదానంలో ఆదివారం ఎస్పీ రిశాంత్‌రెడ్డి పావురాలను ఎగురవేసి, కాగడా వెలిగించి, బెలూన్లను ఎగురవేసి జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2024ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు టీమ్ వర్క్‌ను పాజిటివ్‌గా తీసుకొని విజయం సాధించాలన్నారు. అలాగే క్రీడల వల్ల వ్యక్తిగతంగా ఎదిగే అవకాశం వుంటుందన్నారు. పోలీసులకు ఎక్కువగా విఐపిలు, వివిఐపి డ్యూటీలు వుంటాయని, దీంతో ప్రతి ఒక్కరు ఎంతో మానసిక ఒత్తిడికి గురై వుంటారని, ఇలాంటి క్రీడలతో ప్రతి ఒక్కరు ఒత్తిడి నుండి బయట పడవచ్చునన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో అథ్లెటిక్స్, టెన్నిస్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, టగ్‌ఆఫ్‌వార్‌తో పాటు పలు అంశాలతో క్రీడలు వుంటాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు ముఖ్యం కాదని, క్రీడల్లో పాల్గొని తమలోని ప్రతిభను ప్రదర్శించి క్రీడాస్ఫూర్తితో గెలుపోటములను స్వీకరించాలన్నారు. అంతకు ముందు ఎస్పీ రిశాంత్‌రెడ్డి క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్‌ను తిలకించి చిత్తూరు, పలమనేరు, నగరి సబ్ డివిజన్లతో పాటు ఆర్మ్డ్ రిజర్వ్ విభాగ క్రీడాకారుల జట్లను పరిచయం చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎఎస్పీ ఎల్.సుధాకర్, సెబ్ ఎఎస్పీ శ్రీలక్ష్మి, ఏఆర్ ఎఎస్పీ జి.నాగేశ్వరరావు, ఎస్‌బి డిఎస్పీ శ్రీనివాసులురెడ్డి, మూడు సబ్ డివిజన్ల పోలీసు అధికారులు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పం పట్టణంలో రెండు ఇళ్లలో భారీ చోరీ



బీరువాను పగలగొట్టిన దృశ్యం

కుప్పంరూరల్, జనవరి 21 ప్రభాతవార్త
కుప్పం పట్టణంలో శనివారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. పట్టణంలోని హెచ్‌పి రోడ్‌లో రెండు ఇళ్లలో భారీగా చోరీలకు పాల్పడ్డారు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. హెచ్‌పి రోడ్డులోని సాయిబాబా ఆలయ సమీపంలో పార్వతి, అజంతకుమారిలు నివాసం ఉంటున్నారు. వీరు బయట ఊరికెళ్లిన సమయంలో గుర్తు తెలియని దుండగులు వీరి ఇళ్లల్లో చొరబడి బీరువాలు పగలగొట్టి చోరీలకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. అజంతకుమారి నివాసంలో ఉన్న సుమారు ఎనిమిది కిలోల వెండి, రెండువందల గ్రాముల బంగారం, 55వేల నగదు, పార్వతి ఇంట్లో సుమారు ఇరవై తులాల బంగారం, ఒకటిన్నర కిలో వెండి, డెబ్బై వేల నగదు చోరీకి గురైనట్లు బాధితులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాలను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రూ.40లక్షలతో ఏడుగంగమ్మల ఆలయం జీర్ణోద్ధారణ



శ్రీకాళహస్తి, జనవరి 21 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున చేపట్టిన నిర్మాణాల్లో వేగం పెంచాలని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను కోరుతున్నారు. పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధిలోని ఏడు గంగమ్మల ఆలయం రూ.40లక్షలతో అలాగే ప్రసన్న వరదరాజస్వామి ఆలయం రూ.7కోట్లతో చేపట్టి పనులు యుద్ధ ప్రాతిపదికపై జరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా రెండేళ్ళలో ఎన్నో ఆలయాల జీర్ణోద్ధారణ కార్యక్రమాలు చేపట్టారు. ఆలయాలకు కొత్త శోభను చేకూరుస్తున్నారు.

**గిరిప్రదక్షిణ మార్గంలో ఆలయాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రతి ఏడాది మహాశివరాత్రి, సంక్రాంతి సందర్భంగా గిరిప్రదక్షిణం చేయటం ఆనవాయితి. ఈ దారి 21కిలో మీటర్లు సుమారు 15

### యుద్ధ ప్రాతిపదికపై పనులు

గ్రామాలు వస్తాయి. ఈ గిరి ప్రదక్షిణం ప్రాధాన్యతకు సంబంధించి ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు వివరించిన తరువాత ఈ మార్గాన్ని అభివృద్ధికి స్థానిక పాలకులు దృష్టి సారించారు. తమిళనాడులోని తిరువన్నాళమలైలో ఈ గిరి ప్రదక్షిణను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ నేపద్యంలో మొదటి దశలో రూ.18కోట్లు వెచ్చించి చక్కటి సిమెంటు రోడ్డు, వృద్ధులు వెళ్ళటానికి ఉచిత బస్సును ఏర్పాటు చేసారు. అయితే ప్రతి పౌర్ణమికి ఇక్కడ రాత్రి గిరిప్రదక్షిణను కొందరు నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో గిరి ప్రదక్షిణ మార్గంలో ఉన్న విడిది మండపాలు, ఆలయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. శుక్రవారం ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులతో కలసి నిర్మాణాలు జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ నేపథ్యంలో శివనాథపురం, రామాపురం, వేడాం, తుఫాన్ సెంటర్ పవనివారి కండ్రిగ గ్రామాల వద్ద ఒక్కొక్కటి రూ.12లక్షలతో విడిది మండపాల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికపై జరుగుతుంది. ఈ నిర్మాణాలను పరిశీలించారు. అలాగే రూ.40లక్షలతో చేపట్టిన ఏడు గంగమ్మల ఆలయ పునర్నిర్మాణం, దుర్గామల్లేశ్వరాలయం, మార్కండేయ తీర్థంలు ఒక్కొక్కటి రూ.10లక్షలతో పునర్నిర్మాణం చేపడుతున్నారు. రూ,7కోట్లతో చేపట్టిన ప్రసన్న వరదరాజస్వామి ఆలయం నిర్మాణాన్ని వేగవంతం చేయటానికి కుప్పం నుంచి ప్రత్యేక నైపుణ్యం కల్గిన కళాకారులను రప్పించారు.

## సీఎంకి అంబేడ్కర్ పేరు ఉచ్ఛరించే నైతిక అర్హత లేదు

**- మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్**

గూడూరు, జనవరి 21 ప్రభాతవార్త
సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దళిత ద్రోహి అని, ప్రజలకు సుపరిపాలన అందించాల్సిన ముఖ్యమంత్రి దుర్మార్గుడిలా ప్రవర్తిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం బటన్ నొక్కుతానని సీఎం చెబుతుంటారని, దానివల్ల ప్రజలకు ఇచ్చేది పిసరంత, ఆయనకు మాత్రం లాభం కొండంత అని విమర్శించారు. గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేఖరులతో ఆయన మాట్లాడారు. చంద్రబాబు సభలకు ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన చూసి సీఎంతో సహా వైసీపీ నాయకులకు ఓటమి భయం పట్టుకుందని అన్నారు. దళితులకు అన్ని విధాలుగా న్యాయం చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, చంద్రబాబునాయుడు దళితుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్‌రెడ్డికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరు ఉచ్ఛరించే నైతిక అర్హత లేదన్నారు. దళితులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిన జగన్‌రెడ్డి ఏ ముఖం పెట్టుకొని అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని ఎద్దేవా చేశారు. కోడికత్తి డ్రామాలో దళిత బిడ్డ శ్రీనివాస్‌ను ఏళ్ల తరబడి జైలు పాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టీల కోసం కోడెగిత్తలతో కుస్తీ

### జనసంద్రంగా మారిన మాంబేడు

వెదురుకుప్పం, జనవరి 21 ప్రభాతవార్త :
మండలంలోని మాంబేడు గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని నిర్వహించే జల్లికట్టు పోటీలను ఆదివారం ఉత్సహంగా ఉల్లసంగా గిత్తల పోరు నిర్వహించారు. సంక్రాంతి పండుగలో భాగంగా కనుమ రోజు నిర్వహించే కోడెగిత్తల పోటీలు ఆలస్యంగా నిర్వహించగా పెద్ద సంఖ్యలో పోటీలను తిలకించడంకు జనం తరలిరావడంతో మాంబేడు జనసంద్రంగా మారింది. యువకులు రెట్టించిన ఉత్సహంతో గిత్తలతో పోటీకి దిగడంతో గిత్తల పోరు ప్రారంభమైంది. గ్రామంకు పెద్ద సంఖ్యలో జనం తరలిరావడంతో సంక్రాంతి శోభ సంతరించుకుంది. గ్రామాన్ని యువకులు మాడితోరణాలు, రంగు కాగితాలు అంటించి పశువుల పోటీలకు అందంగా ముస్తాబు చేశారు. రైతులు తమ కోడిగిత్తలకు కొమ్ములు చెక్కి రంగులు వేసి వివిధ అంకరణతో ముస్తాబు చేయడంతో పాటు కొమ్ములకు తమ ఇష్టామైన రాజకీయ నాయకులు, దేవుళ్ళ, సినిమా హిరోల చిత్రాలతో కూడిన చెక్కపట్టీలను కట్టించి అలంకరించారు. కొందరు రైతులు గిత్తలకు టవల్, నగదు బహుమతులు కట్టి పోటీకి దించారు. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి గిత్తలను పందెలకు తీసుకురావడం జరిగింది. అల్లె వద్ద కుస్తీకి సిద్ధమైన యువకులు ఉత్సహంతో ఊలలు, కేరింతల నడుమ పౌరుషంతో పోటీలకు దిగడంతో గ్రామస్థులు గిత్తలను వదలి పెట్టారు. పౌరుషంతో గిత్తలు జనంను చీల్చుకుంటు దప్పుల దరువులు మధ్య పరుగులు తీశాయి. యువకులు పట్టుజారకుండా గిత్తలను పట్టుకోవడంకు ప్రయత్నాలు చేశారు. కొన్ని గిత్తలు దొరకగా మరికొన్ని గిత్తలను జనం మధ్య పరుగులు తీశాయి. చెక్కపట్టీలు దక్కించుకున్న యువకులు కేరింతలు కొట్టి, విజయదరహాసంతో ఊగిపోయారు. చెక్కపట్టీల కోసం యువకుల మధ్య ఘర్షణలు తోపులాటలు జరిగాయి. కాగా మరో గిత్తలు గుంపు పరుగులు తీస్తుండంతో తోపులాటలు వదలి పట్టుకోవడంకు ప్రయత్నాలు చేస్తారు. పోటీలు ఆధ్యంతం రసవత్తంగా సాగాయి. చెరుదుమదురు సంఘటనలు మినహా పోటీలు ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగాయి. పోటీలలో గిత్తలను నిలువరించే ప్రయత్నంలో కొందరు యువకులు చిన్న చ్నిన్న గాయాలు పాలైవడం జరిగింది. చుట్టప్రక్కాల మండలాలు, తిరుపతి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో పోటీలు తిలకించడంకు జనం రావడంతో పల్లెకు సంక్రాంతి శోభసంతరించుకుంది.



గిత్తలను నిలువరించే ప్రయత్నం చేస్తున్న యువకులు

## ప్రజలకు మెండుగా గ్రామ దేవత ఆశీస్సులు

గుడిపాల, జనవరి 21 ప్రభాతవార్త:



మండలంలోని అనుపు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ దేవత ఆలయంకు ఆదివారం కుంభాభిషేకం నిర్వహించారు. గ్రామ పెద్దలు గ్రామస్తులందరికీ గ్రామ దేవత ఆశీస్సులు మెండుగా వుండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ ఎంపిపి అనిల్‌కుమార్‌ను గ్రామస్తులు సన్మానించి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు బాలసుబ్రమణ్యం, నిత్యానందం, చందు, శివ, చల్ల, పృధ్వీపాల్గొన్నారు.

## మృతి చెందిన టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

గుడిపాల, జనవరి 21 ప్రభాతవార్త:



గుడిపాల మండలం బట్టువాండ్లవూరు గ్రామంకు చెందిన సీనియర్ టిడిపి కార్యకర్త సుబ్రమణ్యం నాయుడు మృతి చెందడంతో ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను మండల టిడిపి అధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు, పార్టీ నాయకులు కలిసి 30 వేల రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు మాట్లాడుతూ మృతుడి కుమార్తె జ్యోత్స్న విద్యకు అవసరమైన ఖర్చును పార్టీ భరిస్తోందని పేర్కొన్నారు. అలాగే కుమారుడు గిరీష్ విద్యకు అయ్యే ఖర్చును జెజెఎం ట్రస్ట్ భరిస్తోందని సీనియర్ నాయకులు గురజాల చెన్నకేశవులు పేర్కొన్నారు. పార్టీ నాయకులు సాంబశివనాయుడు, రవినాయుడు, శంకర్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## కోడికత్తిశీను కుటుంబీకుల దీక్ష సిఎం జగన్‌కు సిగ్గుచేటు

– ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, జనవరి 21 ప్రభాతవార్త

వైజాగ్ ఎయిర్‌పోర్టులో సిఎం జగన్‌పై హత్యాయత్నం కేసులో దాదాపు ఐదేళ్లుగా జైలులో ఉన్న కోడికత్తి శీను కుటుంబం న్యాయం కోసం దీక్షకు దిగడం సిఎం జగన్‌కు సిగ్గుచేటు అని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం శీనుకు న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ స్థానిక డా॥ అంబేద్కర్ విగ్రహం వద్ద దేశం నేతలు నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ మీడియాతో మాట్లాడారు. దళితుల ఓట్లను సింపధీతో వేయించుకున్న సిఎం జగన్ ఒక్కమాట చెబితే శీనును వదిలిపెడతారన్నారు. తనకు న్యాయం చేయాలని శీను కూడా జైలులో దీక్ష చేయడం అతని తల్లి, అన్న దీక్షలకు దిగడం బాధాకరమన్నారు. సామాజిక న్యాయం అంటూ అంబేద్కర్ విగ్రహంను ప్రారంభించిన సిఎం జగన్ చేస్తున్న సామాజిక న్యాయం ఇదేనా అని ప్రశ్నించారు. కార్యక్రమాల్లో ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, నేతలు రాజ్‌కుమార్, డా॥ వెంకటేష్, మునిరాజు, నరేష్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌డి ఆస్పత్రిలో ఉచిత ఆర్థోవైద్య శిబిరం

కుప్పం, జనవరి 21 ప్రభాతవార్త



స్థానిక బిఆర్‌డి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఛైర్మన్ డా॥ సురేష్‌బాబు సహకారంతో బిఆర్‌డి ఆస్పత్రిలో బెంగళూరు మణిపాల్ ఆస్పత్రి డా॥ రాజేష్ శ్రీనివాస్ ఉచిత ఆర్థోపెడిక్స్ వైద్య శిబిరంను నిర్వహించారు. ఈసందర్భంగా ఎముకలు, మోకాలి తదితర సమస్యలు ఉన్న సుమారు 140మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్లకు 39మంది ఎంపిక

కుప్పం, జనవరి 21 ప్రభాతవార్త



సాయిమాతా సేవా ట్రస్ట్, బెంగళూరు శంకర కంటి ఆస్పత్రి అధ్వర్యంలో స్థానిక బాలుర హైస్కూల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు రెండు వందలమంది కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి చికిత్సలు చేసి 39 మందిని ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. వైద్య సిబ్బంది శివప్రకాష్, వినోద, లావణ్య, ట్రస్ట్ వ్యవస్థాపకులు డివిన్ జగదీష్‌బాబు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చంద్రబాబు తరపున ఆర్థికసాయం

కుప్పంరూరల్, జనవరి 21 ప్రభాతవార్త

మండలంలోని కనమపచ్చార్లపల్లికి చెందిన వెంకటేష్ కుమారుడు వాసు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు తరపున వారి కుటుంబానికి దేశం నేతలు పదివేల రూపాయల ఆర్థికసాయాన్ని అందించారు. కార్యక్రమంలో తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, నేతలు డా॥ వెంకటేష్, కన్నన్, మణి, రాజగోపాల్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృతుడి కుటుంబానికి 'జిజెఎం' ఆర్థికసాయం

చిత్తూరురూరల్, జనవరి 21 ప్రభాతవార్త:



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త రవి కుటుంబానికి గురజాల జగన్‌మోహన్ (జిజెఎం) ఛారిటబుల్‌ట్రస్ట్ తరపున రూ. 50వేల నగదును అందజేసి తన ఔదర్యాన్ని చాటుకొన్నారు. అలాగే తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం తరపున అన్ని విదాలుగా ఆదుకొంటామని రవి సోదరి దేవికమ్మకు బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శేషాద్రి, ఆనంద్, మదన్‌లతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మోటార్ల కెబుల్ తీగలు చోరీ

ఆందోళనలో రైతులు

వెదురుకుప్పం, జనవరి 21 ప్రభాతవార్త :

వ్యవసాయ బోరు మోటార్లకు అమర్చిన విద్యుత్ కెబుల్ తీగలను దొంగలు కత్తరించుకుపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వెదురు కుప్పం, కానాలవారిఇండ్లు గ్రామాల పరిధిలో బోరు మోటార్లకు అమర్చిన రాగి తీగలను దుండగలు కత్తరించుకుని వెళ్ళారని చెప్పారు. స్టాటర్ల నుంచి బోరు బావిలోకి కెబుల్ అమర్చడం జరుగుతుంది. కాగా రాగి తీగలు కావడంతో దుండగలు స్టాటర్ నుంచి బోరు బావి వరకు గలతీగలను రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోవడం జరిగిందన్నారు. ఉదయం వ్యవసాయ బోరు బావుల వద్దకు వెళ్ళిన రైతులు లాబోదిబోమంటున్నారు.దుండగలు తెలివిగా తీగల పైనున్న రబ్బరు తొలగించి అక్కడే పడవేసి కేవలం కాపర్ మాత్రం తీసుకున్నారని చెప్పారు. రైతులు జానకిరామ రెడ్డి, శివా రెడ్డి, దొరస్వామి రెడ్డి, మునిచంద్రా రెడ్డి గురవయ్య బోయుడు బోరు బావుల తీగలు అపహరణకు గురైన్నట్లు చెప్పారు.పోలీసులుదుండగులనుగుర్తించి తీగల దొంగతనాలకు అడ్డుకట్టవేసి న్యాయం చేయాలని కోరారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు జన్మదినం

చిత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త:



తెలుగుదేశం సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు 72వ జన్మదినంను ఆదివారం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు 72 కేజీల కేక్‌ను కట్ చేసి నాయకులు, కార్యక్తలకు తినిపించగా జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు కాజూరు రాజేష్ ఆధ్వర్యంలో మురకంబట్టు క్రాస్‌లోని దివంగత మాజీ టిటిడి ఛైర్మన్ డికె ఆదికేశవులు విగ్రహం ఎదుట ఆయన తనయుడు డిఎ శ్రీనివాస్, చిత్తూరు అసెంబ్లీ తెలుగుదేశం ఆశావాహులు కాజూరు బాలాజీ, చంద్రప్రకాష్ తదితరుల సమక్షంలో బిఎన్.రాజసింహులు కేక్ కట్ చేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో మాజీ మేయర్ కఠారి హేమలత, గురజాల జగన్మోహన్‌నాయుడు, చంద్రప్రకాష్, నాయకులు వెంకిటీల సురేంద్రకుమార్, జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషక్, యాదమరి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు చిత్ర, నాయకులు గిరి, అనుపాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో ఇంటింటికి ఆయోధ్య అక్షింతలు

పాలసముద్రం, జనవరి 21 ప్రభాతవార్త:



ఆయోధ్యలో సోమవారం జరిగే రామ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా గ్రామాల్లో సైతం పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించేలా చేయాలని జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు పేర్కొన్నారు. ఆయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట పురస్కరించుకొని ఆదివారం చంద్రశేఖర్‌నాయుడు, బిజెపి నాయకులు పాలసముద్రంలో ఇంటింటికి వెళ్ళి అక్షింతలు అందజశారు. వారు మాట్లాడుతూ ఆయోధ్య శ్రీబాలరాముల వారి పూజా కార్యక్రమాలు ఉదయం 9.30 గంటల నుండి ప్రత్యక్ష ప్రసారం అవుతాయని వీటిని వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు

ఎస్ఆర్‌పురం, జనవరి 21 ప్రభాతవార్త:

క్షేత్ర స్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందజేయడానికి పథకాలపై విస్తృతంగా క్షేత్ర స్థాయిలో ప్రచారం కల్పించడానికి ప్రధాని మోడీ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభమైందని ఎంపిడిఓ కృష్ణయ్య అన్నారు. ఎస్ఆర్ పురం గ్రామంలో ఆదివారం వికసిత్ భారత్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వాహనం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను స్క్రీన్‌పై డిస్ప్లే చేసి ప్రదర్శించారు.విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకొన్నాయి. ఎవరైనా పథకాలకు అర్హులై వుండి వారికి పథకాలు అందకుంటే వారి పేర్లను అధికారులు నమోదు చేసుకొన్నారు.ఎంపిడిఓ కృష్ణయ్య, ఎంఇఓ అరుణాచ లరెడ్డి, సర్పంచ్ హరిత కుప్పయ్య, మండల బిజెపి అధ్యక్షుడు జ్యోతిరెడ్డి, జిల్లా బిజెపి మాజీ కార్యదర్శి వేణుగోపాలచ్చారి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## మంచి పాలనకోసం 'చంద్రన్న'ను ఆదరిద్దాం : చల్లాబాబు

చౌడేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త



రాష్ట్రంలో సుపరిపాలన కోసం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆదరిద్ధామని నియోజ కవర్గ తేదేపా ఇన్‌ఛార్జీ చల్లా రామచంద్రారెడ్డి(బాబు)అన్నారు. ఆదివారం మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి) ఆధ్వర్యంలో చౌడేపల్లి, గోసలకురపల్లి, చిన్నకొండామర్రి, పొదపల్లి, చిట్రెడ్డిపల్లి తదితర గ్రామాల్లో " బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ "కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంతోపాటు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో గడప గడపకూ తిరుగుతూ రాబోయే ఎన్నికల్లో తేదేపాకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఎన్నిలక మినీ మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఉదయాన్నే స్థానిక బస్టాండులో ఆయనకు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. నియోజకవర్గ జనసేన బాధ్యుడు చిన్నరాయల్, పురుషోత్తమ్, లక్ష్మీపతిరాజు, తేదేపా మండల ఉపాధ్యక్షుడు ఆవుల రామచంద్రయ్య, పార్లమెంట్ నియోజకవర్గాల అధికార ప్రతినిధి వెంకట్రమణ, ప్రచార కార్యదర్శి మునివెంకటప్ప, మైనార్టీ అధ్యక్షుడు ఎస్ఎమ్‌డిగనీ, కార్యదర్శి శ్రీనివాసులునాయుడు, తెలుగుయువత పవన్, బోయకొండ సుబ్బు, ఎస్సీ సెల్ లక్ష్మీనారాయణ, డాక్టర్ మహేష్‌బాబు, పరికిదొన సుబ్రమణ్యం, హరి, ప్రభాకర్, ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలరించిన మురళీ వాయిద్యం

–మొదలైన ధర్మప్రచార మహోత్సవాలు

బోయకొండ(చౌడేపల్లి), జనవరి 21 ప్రభాతవార్త



శక్తిక్షేత్రం బోయకొండపై మురళీ వాయిద్యం భక్తులను అలరించింది. ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా అమ్మవారి ఆలయంలో పలు కార్యక్రమాలు జరిగాయి. ప్రముఖ జానపద నృత్య కళాకారుడు రెడ్డెప్ప ఆధ్వర్యంలో మురళీ వాయిద్యం, భజనను ఛేర్మన్ నాగరాజరెడ్డి, ఇఓ చంద్రమౌళిలు ప్రారంభించారు. ధర్మప్రచార వారోత్సవాల్లో ప్రతి రోజూ వివిధ భజనలు నిర్వహిస్తారని ఇఓ తెలిపారు. ఆలయ అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

చౌడేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త

స్థానిక ఉన్నతపాఠశాల ఆవరణంలో 1988–89పూర్వ విద్యార్థులచే నిర్వహించబడ్డ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కుప్పం పిఇఎస్ ఆరోగ్య కేంద్రం వైద్యుల ఆధ్వర్యంలో రోగులకు వైద్య సేవలందించారు. శిబిరంలో 520మంది రోగులకు పరీక్షలు నిర్వహించగా వారిలో 50మంది వివిధ ఆరోగ్య సమస్యలతో మెరుగైన వైద్యం కోసం సిఫారసు చేశారు. పలువురు రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసారు. చౌడేపల్లి ఉన్నతపాఠశాల 1988–89పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

కాణిపాకం, జనవరి 21 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భకురాలు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు చిత్తూరు కొత్రకోనకు చెందిన సుమన అనే భక్తురాలు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రమేష్‌లకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.

## కాణిపాకం ఆలయ పరిసరాల్లో కొనసాగుతున్న స్వచ్ఛతీర్ధం

కాణిపాకం, జనవరి 21 ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగనున్న స్వచ్ఛతీర్థం ఆలయశుద్ధి సేవ కార్యక్రమంను ఆదివారం ఆలయ పరిసరాల్లో కొనసాగించారు. భారత ప్రధాని పిలుపుమేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఈనెల 14 నుండి దేవస్థానంలోని ప్రధాన ఆలయం, అనుబంధ ఆలయ పరిసరాల్లో ఆలయశుద్ధి, స్వచ్ఛతీర్థం సేవ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం వంద అడుగుల రోడ్డు, నూతన ఆర్చి నిర్మాణం దగ్గర తదితర ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ,ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, సూపరెండెంట్ వాసు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ తిరుమల గిరి, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## పరేడ్‌కు ఎన్‌బీకేర్ ఐఎస్‌టి విద్యార్థి

కోట,జనవరి 21 ప్రభాతవార్త

దిల్లీలో ఈ నెల 26న నిర్వహించనున్న గణతంత్ర్య పరేడ్‌కు కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేర్ ఐఎస్‌టిలో రెండవ సంవత్సరం ఇసిఇ చదువుతున్న అభిషయకీర్తనపాల్ ఎంపికయ్యారు. ఈ విద్యార్థి నేవీ,సాంస్కృతిక విభాగాల్లో బెస్ట్ కేడెట్గా ప్రతభ చాటుకున్నాడు.దేశ వ్యాప్తంగా ప్రతిభావంతులైన కేడెట్లకు ఎర్రకోట వద్ద జరిగే గణతంత్ర వేడుకల్లో కవాతు చేసేందుకు అవకాశం కల్పిస్తారు. ఇందుకు డ్రిల్, నడవడిక,ప్రతిభ, అంగ్లభాషపై పట్టు, వంటి అంశాలన్నీ పరిగణలోకి తీసుకుని వివిధ దశల్లో వడపోత చేపడతారు. ఇందులో భాగంగా నిర్వహించిన ప్రత్యేక ఎంపికలో అభిషయ కీర్తనపాల్ సత్తా చాటడంతోఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్,డాక్టర్,వి.విజయకుమార్ రెడ్డి , ఇసిఈ విభాగ ధిపతి, డాక్టర్,జి.హరినాద్‌రెడ్డి,లెఫ్టినెంట్,మల్లికార్జన్‌రెడ్డి,ఎన్‌సిసిఆఫీసర్‌గోవిందమాదవయ్య అభినషయ కీర్తనపాల్ ను అభినిందించారు.

## అంజేనీయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కోట,జనవరి 21 ప్రభాతవార్త

అయోధ్యలోని బాల రాముడు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా కోటలోని అభయఅంజేనీయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయని విశ్వహిందు పరిషత్ నాయకులు వాసు, ప్రసాద్‌బాబులు చెప్పారు.వారు ఆదివారం కోటలో విలేకర్లతో మాట్లాడుతూ హనుమాన్ చాలీసా, పారాయణ శోభాయాత్ర నగర కీర్తన వైభవంగా జరుగునున్నట్లు చెప్పారు. వివిధ రకాల దేవతామూర్తుల వేషధారణలు ధర్మరదాలు, వేలాది మంది భక్తులతో వేడుక ప్రారంభమవుతోందన్నారు. ఈ నెల 22న రామ జన్మభూమిలో అయోధ్యలో రామాలయంలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతోందన్నారు.అనంతరం స్దానిక అంజేనీయస్వామి ఆలయంలో అన్నదానం కార్యక్రమం కూడా ఉంటుందన్నారు.అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్టకు అంతా సిద్దమైన వేళ.. భక్తజనం పులకిస్తోంది. ఈ క్రతువులో తమ వంతు భాగస్వామ్యం ఉండాలని పరితపిస్తోంది. ఈ నేపధ్యంలో వ్యయ ప్రయాసకోర్చి అయోద్యకు వెళ్ల లేని పలువురు వివిధ రూపాల్లో కార్యక్రమాలు చేపడుతున్నారు.

## కార్యకర్త జోగి శ్రీనివాసులు కుటుంబానికి ఆర్థిక సహాయం

చిల్లకూరు, జనవరి 21, ప్రభాతవార్త



చిల్లకూరు మండలంలోని చింతవరం గ్రామం నందు చనిపోయిన పార్టీ కార్యకర్త జోగి శ్రీనివాసులు భౌతికకా యానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యకర్త కుటుంబ సభ్యులను పరామర్శించి 20000 వేల రూపాయిలు ఆర్థిక సహాయం అందించారు. ఆయనతో పాటు తూపిలి చందు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా లెనిన్ శత వర్ధంతి వేడుకలు

గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త

గూడూరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గూడూరు సిపిఎం సెంటర్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మూలించడానికి లెనిన్ అనేక పోరాటాలు చేశారన్నారు. ప్రపంచంలోని సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్ యుద్ధంగా మార్చి విప్లవ విజయాన్ని సాధించింది లెనిన్ మాత్రమేనని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి సురేష్, నాయకులు బి. చంద్రయ్య, వెంకటరామిరెడ్డి, పామంజి మణి, ఎంబేటి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

చిల్లకూరు, జనవరి 21, ప్రభాతవార్త



మండల పరిధిలోని చింతవరం గ్రామానికి చెందిన జోగి శ్రీనివాసులు (45) అనే వ్యక్తి శనివారం సాయంత్రం గూడూరుకి బైక్ పై వెళుతున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చిల్లకూరు ఎస్ఐ ఎం. అంజిరెడ్డి సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రాంతంలో తరలించారు.

# ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణీ

కోట,జనవరి 21 ప్రభాతవార్త

అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్టకు అంతా సిద్దమైన వేళ.. భక్తజనం పులకిస్తోంది. ఈ క్రతువులో తమ వంతు భాగస్వామ్యం ఉండాలని పరితపిస్తోంది. ఈ నేపధ్యంలో వ్యయ ప్రయాసకోర్చి అయోద్యకు వెళ్ల లేని పలువురు వివిధ రూపాల్లో కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నెల 22 న రామ జన్మభూమి అయోధ్యలో రామాలయంలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరగనుంది.ఆ మేరకు కోట మండలంలోని వెంకనపాళెంలో ఆదివారం గ్రామంలో రాష్ట్ర భాజపా కార్యవర్గ సభ్యులు పనబాక కోటిశ్వరరావు



ఆధ్వర్యంలో అయోద్య నుంచి వచ్చిన అంక్షితలను కోటలోని అంజేనీయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజులు నిర్వహించారు.అనంతరం ఇంటింటికి అంక్షితలను పంపిణీ చేశారు.అయోధ్య రామ మందిరం విశిష్టతను తెలియజేస్తూ ముద్రించిన కర పత్రాలను, అయోధ్య రాముడి అక్షింతలను భక్తలకు పంచుతూ పుర వీదుల్లో శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా కోటీశ్వరరావు మాట్లాడుతూ అయోధ్యలో భవ్య రామ మందిరంలో సోమవారం బాలరాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం వైభవోపేతంగా జరగనుందిని,ఈ అపురూపు ఘట్టాన్ని చూసేందుకు కోట్లాది మంది ఎదురు చూస్తున్నారని ఇప్పటికి ఏపీ నుంచి లక్షలాదిమంది అయోద్యకు తరలి వేళ్లారని పేర్కొన్నారు.

## సూళ్లూరుపేటలో మోగా వైద్యశిబిరం

కోట,జనవరి 21 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలోని రోటరి క్లబ్ తిరుపతి ఆరవింద్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో ఆదివారం అలవలవారీ రోటరీ కంటి ఆసుపత్రిలో నిర్వహించిన మోగా వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని ప్రముఖ వైద్యనిపుణులు డా.సాయిబాబ ప్రారంభించారు. రోగులను పరీక్షించి 25 మదికి చికిత్సలు చేసేందుకు రోగులను గుర్తించారు. వీరికి ఉచితంగా చికిత్సలు చేసేందుకు అన్నీ ఏర్పాట్లును చేసినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు అట్రంబాకం దశరాధరెడ్డి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరి క్లబ్ అధ్యక్షులు వేనాటి ధనుంజయరెడ్డి, కె.రామకృష్ణ, ఆరని రవి, భాస్కర్, దూవ్వూరు సుబ్రమణ్యరెడ్డి, తన్నీరు శేషగిరిరావు, ఆలవల సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## వరికోతలు ప్రారంభం

దొరవారిసత్రం, జనవరి 21 ప్రభాతవార్త

దొరవారిసత్రం మండల పరిధిలోని మెట్ట ప్రాంతాల్లో వేసిన వరిపంట కోతలు ప్రారంభమయ్యాయి. అక్కరపాక, మీజూరు, కారికాడు, వేలుకాడు, కల్లూరుకండ్రిగ తదితర గ్రామాల్లో వేసిన వరిపంట వరికోత మిషన్ల సహాయంతో కోతలు ప్రారంభించారు. ఒక్కో ఎకరాకు సుమారు 25 నుంచి 30 బస్తాలు దిగుబడి వస్తున్నట్లు రైతులు అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటివరకు వరిపంట రకాలపై ఎలాంటి మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించకపోవడంతో దళారులు ధరలను నిర్ణయిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ధాన్యానికి గిట్టుబాటు ధర ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.

## చేనిగుంట వద్ద ట్రాక్టర్ ఢీకొని యువకుని మృతి

తడ, జనవరి 21 ప్రభాతవార్త

తడ మండలం చేనిగుంట వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కె.సాయివంశీకృష్ణ మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు, సూళ్లూరుపేట నుంచి తడ వైపు మోటార్‌బైక్‌పై వస్తున్న వంశీకృష్ణను జాతీయ రహదారిపై వెళుతున్న ట్రాక్టర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఇతనిది కావలి రూరల్ మండలం మద్దూరుపాడు గ్రామంగా గుర్తించారు. తడలోని ఒక హోటల్‌లో పనిచేస్తున్నట్లు సమాచారం. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వాకాడు సెబ్ సిఐ ప్రసన్నలక్ష్మీ బదిలీ

వాకాడు,జనవరి 21 ప్రభాతవార్త



వాకాడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బూర్యోస్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ప్రసన్న లక్ష్మీ మంగళగిరికి బదిలీయ్యారు. వాకాడుకు బాపట్ల జిల్లా నగరం నుంచి సెబ్ సిఐగా దేవర శ్రీనివాసులు రానున్నారు. అదే విధంగా సెబ్ ఎస్ఐగా రవీంద్రబాబు కూడా బదిలీయ్యారు. రవీంద్రబాబు పల్నాడు జిల్లాలో మాచర్లకు,మాచర్లలోపనిచేస్తున్న సెబ్ ఎస్ఐ జయరావు వాకాడుకు రానున్నారు.

## విజయసాయిరెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు

ఓజిలి, జనవరి 21 ప్రభాతవార్త



సూళ్లూరుపేట నియోజకవర్గం పరిధిలోని నాయుడుపేటలో జరగనున్న సామాజిక సాధికార యాత్రలో పాల్గొనడానికి విచ్చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కలిశారు. ఆయనతో పాటు ఎంఎల్‌సి, గూడూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేరిగ మురళీధర్, ఓజిలి మండల వైసీపీ యువ నాయకులు గుడ్ల వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## గెరిగపల్లిలో నూతనంగా కాలువల నిర్మాణ పనులు

రామకుప్పం, జనవరి 21 ప్రభాతవార్త



మండలంలోని గెరిగపల్లి గ్రామంలో తొమ్మిది లక్షల రూపాయలతో నూతనంగా కాలువల నిర్మాణ పనులను సర్పంచ్ వాణి అశోక్‌రెడ్డి ప్రారంభించారు. గడపగడపకు కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్సీ భరత్ దృష్టికి గ్రామంలో కాలువల సమస్య తెలియజేయడంతో ఆయన నిధులు మంజూరు చేయించడంతో కొత్తగా కాలువల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు.

# సాధికారత బస్సుయాత్రకు తరలిన వైకాపా శ్రేణులు

సూళ్లూరుపేట,జనవరి 21 ప్రభాతవార్త

సూళ్లూరుపేట నియోజకవర్గంలో నాయుడుపేట కేంద్రంగా నిర్వహించిన సాధికారిత బస్సు యాత్రకు సూళ్లూరుపేట నుంచి వైకాపా శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వేళ్లారు.ఎంపీపీ అల్లారు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు, తరలి వేళ్లారు. యువత ఉత్సహంగా మోటరు సైకిళ్లపై తరలి వేళ్లారు. వీరితో పాటు నాయకులు, కార్యకర్తలు, బస్సుల్లో ,కార్లుల్లో నాయుడుపేటకు చేరుకున్నారు. సూళ్లూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య ఈ బస్సు యాత్ర సాధికారత యాత్రను ఏంతో ప్రతిష్టాత్మకంగా



చేపట్టారు. ఆ మేరకు ఆయన అనుకూల వర్గం వారు మాత్రమే నాయుడుపేటకు భారీ సంఖ్యలో చేరుకున్నారు. తనకు వ్యతిరేకంగా మాట్లాడివారు నోళ్లే మూయించేందకు ఈయాత్రను ఆయన ఒక బల ప్రదర్శనగా మలుచుకొన్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అందుకు తగినట్లుగానే భారీగా జనసమీకరణ చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు జెట్టి వేణు, చిన్న సత్యానారయణ, మీజారు రామకృష్ణ రెడ్డి, బద్దెపూడి మోహన్ రెడ్డి, అయితే శ్రీధర్, చిలక యుగంధర్, కోడూరు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అవలంభించాలి

తొట్టంబేడు, జనవరి 21 ప్రభాతవార్త



వ్యవసాయంలో ఆధునిక పద్దతులు అవలంభిస్తే అన్నదాతలు లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయాధికారి యన్.సురేంద్రరెడ్డి తెలిపారు. వరిపంట పొలంలో ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులలో భాగంగా డ్రోన్‌ల ద్వారా పంటలకు పిచికారి చేసే విధానాన్ని పరిశీలించారు. వరిపంట పొలంలో ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతుల్లో భాగంగా డ్రోన్‌ల వాడకం వల్ల కలిగే ఉపయోగాలు గురించి రైతులకు ప్రయోగాత్మకంగా చూపించారు. ఈసందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రైతులు పురుగుమందులు పిచికారీ చేయడానికి డ్రోన్‌లను ఉపయోగించడం వల్ల రసాయనాలు పంటలపై ఏకరీతిగా ప్రయోగించబడుతాయన్నారు. డ్రోన్‌లు వ్యవసాయ రసాయనాల వాడకాన్ని తగ్గించడంలో సహాయపడుతాయి. వీటి వాడకం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని, అదనంగా డ్రోన్‌లు తక్కువ వ్యవధిలో పెద్ద ప్రాంతాన్ని కూడా డ్రోన్‌ల ద్వారా వరిపైరుకు మందులను పిచికారి చేయవచ్చన్నారు. అలాగే ప్రస్తుతం వెన్నుదశలో ఉన్న వరిపైర్లలో సుడిదోమ ఎక్కువగా ఉందని గుర్తించామన్నారు. దీని నివారణకు వరిమడులలో ఉన్న నీటిని బయటకు తీసివేసి మధ్యాహ్నం 12గంటల తర్వాతఎకరాకుపై-మెట్రోజైన్50శాతం, 120 గ్రాములు లేక బ్యూప్రోఫెజిన్ 25శాతం ఎస్‌సి 330మి.మీ చొప్పున పిచికారి చేయాల్సి ఉందని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## జగన్ అధికార దాహానికి కోడికత్తి శీను జీవితాన్ని చీకటిమయం చేసింది

శ్రీకాళహస్తి, జనవరి 21 ప్రభాతవార్త



జగన్‌రెడ్డి అధికారం కోసం నిరుపేద దళితున్ని పాత్రదారి చేసి కోడికత్తి డ్రామాతో శీను జీవితాన్ని చీకటిమయం చేశారని తిరుపతి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉష అన్నారు. ఆదివారం ఆమె నిర్వహించిన పాత్రికేయుల సమావేశానికి బొజ్జలరిష తారెడ్డి హజరయ్యారు. ఈసందర్భంగా ఉష మాట్లాడుతూ జగన్‌రెడ్డి దళితులపై కపట ప్రేమ నటిస్తూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి మహానుభావుడు అనిపించుకుందామని ప్రయత్నం చేసినప్పటికీ దళిత సమాజం మిమ్మల్ని నమ్మే పరిస్థితిలేదని అంబేద్కర్‌మీద నిజంగా అభిమానం ఉంటే ఆయన ఆశయాలను నెరవేర్చాలి కానీ విగ్రహాలు పెట్టినంత మాత్రన జగన్‌కు దళితులపై ప్రేమ ఉన్నట్లు కాదన్నారు. కార్యక్రమంలో తెలుగుమహిళలు పట్టణ అధ్యక్షురాలు సుమతి, మండల అధ్యక్షురాలు సుభాషిణి, మాజీ కౌన్సిలర్ అనిత, చంద్రకళ, అమ్ములు, ఊహ, జయశ్రీ, అమరావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆకతాయిలకు బుద్ధి చెబుదాం

శ్రీకాళహస్తిరూరల్, జనవరి 21 ప్రభాతవార్త



రాబోవు రోజుల్లో అధికార పార్టీ ఆకతాయిలకు బుద్ధి చెబుదామని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వినూత కోట అన్నారు. ఆదివారం ఆమె తమ అనుచరులతో మండలంలోని ఊరందూరు గ్రామానికి వెళ్ళి తెలుగుదేశం ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డితో చర్చించారు. రిషితారెడ్డి పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తుండగా తెలుగుదేశం ఏర్పేడు మండల ఇన్‌చార్జి సారథ్యంలో కొందరు ఆకతాయిలు ప్రచారాన్ని అడ్డుకోవటానికి ప్రయత్నించటం మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి బ్యానర్లను చించివేయటం ఓ రాజకీయ పార్టీ ప్రచారానికి అడ్డంకి కల్గిస్తూ తమ ప్రచార రథాన్ని అత్యధిక సౌండ్‌తో అడ్డుకోవటం గమనిస్తే ఇది ప్రజా స్వామ్యమా? లేక అధికార పార్టీ అరాచక రాజ్యమా? అని ప్రశ్నించారు.ఇలాంటి ఆకతాయిలకు బుద్ధి చెప్పాలని డిమాండ్ చేసారు.అయితే అధికార పార్టీ అగడాలు, అరాచకాలను అడ్డుకోవాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించటం శోచనీయం అని వినూత విమర్శించారు. రిషితారెడ్డికి తాము మద్దతుగా ఉన్నామని సంఘీభావం తెలిపారు.

## విఎంపల్లిలో రిషితారెడ్డికి ఘనస్వాగతం

శ్రీకాళహస్తి, జనవరి 21 ప్రభాతవార్త



ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 1వ వార్డు విఎంపల్లి. జైహిం ద్పురంలో పట్టణ అధ్యక్షులు విజయకుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి మిన్నల్‌రవి, యూనిట్ ఇన్‌చార్జి కూలిసన్నీడి యోల్, పసలరామకృష్ణ, కోబాకలక్ష్మణ్, కయ్యూరిది లీప్, వెంకయ్యబాబు, తేజ, సాయిచరణ్‌ల ఆధ్వర్యం లో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా బొజ్జలరిషితారెడ్డిని భారీ గజమా లతో సత్కరించి స్వాగతం పలికారు.ఈసందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్ళి రానున్న ఎన్నికల్లో తెలుగు దేశంపార్టీనిఆదరించాలనిబొజ్జలసుధీర్‌రెడ్డికిమద్దతుఇవ్వాలన్నారు.పలువురుతెదేపానాయకులు పాల్గొన్నారు.

## దేవాలయ స్వచ్ఛతీర్థలో ఆలయాలు పరిశుభ్రత

శ్రీకాళహస్తి, జనవరి 21 ప్రభాతవార్త



దేవాలయ స్వచ్ఛతీర్థలో భాగంగా అన్ని దేవాలయాల్లో శుద్ధి కార్యక్రమాన్ని రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా.ఆనంద్ కుమార్ తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటిపురందేశ్వరి సూచనల మేరకు ఆదివారం పట్టణంలోని సన్నిధివీధిలోని శ్రీరాముల ఆలయం యొక్క పరిసరాలును శుద్ధిచేసి పూలమాలతో అలంకరించారు. అనంతరం రేణిగుంట మండలంలోని గుత్తివారిపల్లిలోని వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఆలయ శుభ్రత చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కోలా.ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ అయోధ్య రామమందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు స్వచ్ఛ తీర్థ కార్యక్రమాన్ని మకర సంక్రాంతి రోజు నుంచి నేటి వరకు దేశంలోని అన్ని దేవాలయాల్లో పరిశుభ్రత, శుద్ధి కార్యక్రమాలను నిర్వహించి నేడు దీపావళి పండుగలా ప్రతి ఇంటిలోను ఐదు దీపాలు వెలిగించి శ్రీరామనామ జపం చేయాలని ప్రధాని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అసెంబ్లీ కో కన్వీనర్ కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా సభ్యులు ఎస్వీరమణ, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్‌బాబు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు

శ్రీకాళహస్తి, జనవరి 21 ప్రభాతవార్త



బిజెపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా.ఆనంద్ కుమార్ నేతృత్వం లో బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గరికపాటిరమేష్‌బాబు పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా రమేష్‌బాబును పూలమాల దుశ్శాలువతో సత్కరించి అభినందిం చారు. అనంతరం ఆయనకు శ్రీకాళహస్తీశ్వరుని తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు

పుత్తూరురూరల్, జనవరి 21 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణంలోని కార్వేటినగరం రోడ్డులో వెలసిన భక్తాంజనేయస్వామి ఆల యంలో అయోధ్యలో రామాలయం విగ్రహ ప్రతిష్ట మహాకుంభాభిషేకం సందర్భంగా విశేష పూజలు చేశారు. సాయంత్రం కలశస్థాపన విఘ్నేశ్వర పూజ నవగ్రహ పూజ ప్రత్యేక హో మాలు చేశారు. ఉత్సవ విగ్రహాలకు అభిషే కాలు, అలంకరణలు చేశారు. పూజ అనం తరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ చైర్మన్ హరి ఆధ్వర్యంలో కోలాటాలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉభయ దాతగా థియేటర్ మురళి, క్షత్రియ సంఘం ఆధ్వర్యంలోఈ కార్యక్రమాలను నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ వారు తదితరులు పాల్గొన్నారు.

## తుడ నిధులతో తొండవాడ సమగ్రాభివృద్ధి

తండ్రి తనయుల సహకారంతో రూ.3 కోట్లు

చంద్రగిరి, జనవరి 21 ప్రభాతవార్త:



తుడా నిధులతో తొండవాడ గ్రామపంచాయతీ సమగ్రాభివృద్ధి సాధించినట్లు సింగిల్‌విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి తెలిపారు. తొండవాడ పంచాయతీలో ఆదివారం ఆయన సిసి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొండవాడ సర్పంచ్ మల్లం దీపిక రెడ్డి అభ్యర్ధన మేరకు ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తుడా చైర్మన్‌గా తమ పంచాయతీకి రూ.2 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రస్తుత తుడా చైర్మన్, చంద్రగిరి ఎంఎల్ఏ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తొండవాడ అభివృద్ధి పనులకై కోటి రూపాయలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. తండ్రి తనయుల సహకారంతో తొండవాడ పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. తండ్రి తనయులకు తమ పంచాయతీ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## గాజులమండ్యం శివాలయంలో

అయోధ్య కార్యక్రమాలు ప్రత్యక్ష ప్రసారం



రేణిగుంట, జనవరి 21 ప్రభాతవార్త: గాజులమండ్యం శ్రీ కామాక్షి సమేత మూల స్థానేశ్వర ఆలయంలో సోమవారం అయోధ్యలో కొత్త గా నిర్మించిన రామాలయంలో శ్రీ బాలరాముడు(రామ్‌లల్లా) విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని భక్తుల సౌకర్యార్థం ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఆలయ నిర్వాహకులు జువ్వల ధనంజయరెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణం నందలి కల్యాణ మండపాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్ది అందులో పెద్ద డిజిటల్ టీవీ ద్వారా అయోధ్య శ్రీరామ మందిరంలో జరిగే కార్యక్రమాలన్నింటిని లైవ్ ద్వారా భక్తులను వీక్షించే విధంగా సదుపాయాలను ఏర్పాటు చేస్తామన్నారు.

## వరదయ్యపాలెంలో టిడిపి జయహో బీసీ

వరదయ్యపాలెం, జనవరి 21, ప్రభాతవార్త



వరదయ్యపాలెం మాజీ సర్పంచ్ పన్నెం బాలసుందరం ఇంటి వద్ద జయహో బిసి కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి ఎమ్మెల్యే హేమలత, టిడిపి ఇంచార్జి డాక్టర్ హెలెన్, మాజీ తుడా చైర్మన్ నరసింహ యాదవ్ పాల్గొన్నారు. బిసిలు పడుతున్న బాధలు, వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం అయిందని తెలిపారు. రాష్ట్రంలో బిసిలపై జరిగిన దాడులను వివరించారు. బీసీలకు కుల కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి ఆ కార్పొరేషన్‌కు నిధులు ఎంతెంత మంజూరు చేశారో మనకు బాగా తెలుసని చెప్పారు. పెద్ద పెద్ద బోర్డులు వేసుకుని కార్లకు తగిలించుకోవడానికి తప్ప, కార్పొరేషన్‌ల వలన ఏమి ఒరిగింది అని అన్నారు. చేతి వృత్తుల వారిని ఆదుకోవడంలో టిడిపి ఎప్పుడు ముందుగా ఉంటుందని అన్నారు. ఇలాంటి సమస్యలన్ని పరిష్కారం కావాలి అంటే, బిసిలు అభివృద్ధి చెందాలి అంటే తప్పకుండా టిడిపిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి వక్కానించారు. కొత్తగా తీసుకువచ్చిన భూ హక్కులు చట్టాన్ని తీసుకురావడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారని భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులతో పాటు ముఖ్య నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విజయపురం, జనవరి 21 ప్రభాతవార్త :



మండలంలోని మల్లారెడ్డికండ్రిగ ఆదిఆంధ్రవాడలో మల్లారెడ్డికండ్రిగ నుంచి ఆదిఆంధ్రవాడ వరకూ రూ. 4.00 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిమెంట్ రోడ్డుకు ఆదివారం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా భూమి పూజ చేశారు. వర్షాల సమయంలో ఈ రోడ్డుపై ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సిమెంట్ రోడ్డును మంజూరు చేయడం వల్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్బికె ఛైర్మన్ గుణశేఖర్‌రెడ్డి, మండల వైసిపి అధ్యక్షుడు గోపినాథ్, సర్పంచ్‌లు శాంతి, కుప్పారెడ్డి, భాస్కర్‌రాజు, కుమార్ నాయకులు శరత్‌రెడ్డి, ప్రసన్నకుమార్, శేఖర్‌రాజు, సుధాకర్‌రాజు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో వైసిపి పాలన అట్టర్ ఫ్లాప్

టిడిపి ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య

పుత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త :



రాష్ట్రంలోని అన్ని రంగాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన అట్టర్ ఫ్లాప్ అయిందని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య తెలిపారు. ఆదివారం పుత్తూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గాలి జీవరత్నంనాయుడు, ఎస్.ఎన్.ధనపాల్, రూరల్ విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.రవికుమార్, బాలాజీలతో కలిసి ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో వైఫల్యాలను వివరించారు. మద్య నిషేధమని హామీతో అధికారంలోకి వచ్చి నాసిరకం మద్యం అదికూడా అత్యధిక ధరలతో ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వంలో ఆదరణ పథకం కింద అన్ని వెనుకబడిన కులాల్లోని చేతి వృత్తుల వారికి ఉచితంగా పనిముట్లు అందించామని గుర్తు చేశారు. నా బిసిలు అని చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బటన్ నొక్కే కార్యక్రమం వల్ల బిసి కులాల్లోని కొందరికి మాత్రమే ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. టిడిపి పోలవరం ప్రాజెక్టును 75 శాతం పూర్తి చేస్తే రివర్స్ టెండరింగ్ అనే విచిత్ర ప్రయోగంతో అసలు ప్రాజెక్టునే నాశనం చేశారని విమర్శించారు. టిడిపి ఇసుకను ఉచితంగా ఇస్తే వైసిపి మాత్రం జిల్లాకు ఒక ఇసుక మాఫీయాను తయారుచేసి ఇసుక అక్రమ రవాణా, విక్రయాల ద్వారా కోట్లు దండుకొందని తెలిపారు. దీని వల్ల ఒక యూనిట్ ఇసుకను రూ. 5000 వేలు పెట్టి కొనలేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కరెంట్, ఆర్టీసి ఛార్జీలు రెండు, మూడు రెట్లు పెరిగాయని ఇవి చాలవని ఇంటి, చెత్త పన్నులంటూ ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపారని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు బాదుడే... బాదుడని పేర్కొన్నారు. వైసిపి పాలనలో నష్టపోయిందని బడుగు, బలహీన వర్గాలేనని, ఇక రాష్ట్రంలో దళితుల పరిస్థితి అయితే అత్యంత దయనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపిస్తే ప్రజల భవిష్యత్‌కు తమ అధినేత చంద్రబాబునాయుడు గ్యారంటీని స్పష్టం చేశారు.

## మధన్నా! ఆకతాయిల ఆగడాలను ఆపవా?

రిషితారెడ్డి

శ్రీకాళహస్తి,జనవరి 21 ప్రభాతవార్త



మధన్నా! మీ కుమార్తె పవిత్రమ్మ మా గ్రామం ఊరందూరుకు వస్తే ఎలా గౌరవించాము. మా ఇంటికి తీసుకెళ్లి కాఫీ ఇచ్చి మంచిగా వ్యవహరించాము కదా? మరి మేము శ్రీకాళహస్తిలోని శ్రీరామనగర్‌లో ప్రచారం నిర్వహిస్తుంటే మీ ఆకతాయిలు అడ్డుకోవటం ప్రచార రథంపై 30 సంవత్సరాల పాటు శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని పరిపాలించిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చిత్రాన్ని చించి హంగామా సృష్టించటం న్యాయమా? ఇదేనా మీ పార్టీలో మహిళలకు ఇస్తున్న గౌరవం.మీ కార్యాలయం పరిసరాల్లోని శ్రీరామనగర్ కాలనీలో ఆకతాయిల ఆగడాలు మీ దృష్టికి రావటం లేదా? ఇక్కడ మహిళలు,విద్యార్థినులు పొద్దుగుంకితే తిరగగల్గుతున్నారా? గమనిస్తున్నారా? 40 సంవత్సరాలలో లేనన్ని వికృత చేష్టలు నాలుగున్నర సంవత్సరాల్లో చోటు చేసుకోవటానికి కారకులెవరు? అని ప్రశ్నించారు.ఓ రాజకీయ పార్టీ తరపున ప్రచారం చేస్తున్న ఆడబిడ్డకే రక్షణ లేకుంటే ఇక సామాన్యులు,సామాన్య మహిళల మాటేమిటని రిషితా రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేసుకుంటుంటే మీ బంధువు ఏర్పేడు ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి,అమ్మపాళెం మురళి, ఓ బోర్డు సభ్యుడు పార్టీ కార్యాలయంలో కూర్చొని తమ అనుచరులను ఉసిగొల్పి ప్రచార రథం పై మాజీ మంత్రి చిత్రాలను చించటం, తప్పతాగిన ఆకతాయిలు మా ప్రచార రథానికి ముందు మీ పార్టీ రథాన్ని తీసుకురావటం, అత్యధిక సౌండ్‌తో గందరగోళం సృష్టించి భయానక వాతావరణం కల్పించటం సమంజసమా? మహిళలకు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా? చేసుకునే స్వాతంత్ర్యం కూడా లేదా? అని రిషితారెడ్డి ప్రశ్నించారు.ఇలాంటి విధానాలతో శాంతి భద్రతలకు విఘాతం తప్ప మరేమి లేదన్నారు.

## ప్రతినిరుపేదకు అండగా ఉంటా!

శ్రీకాళహస్తిరూరల్,జనవరి 21 ప్రభాతవార్త



గ్రామాల్లోని ప్రతినిరుపేద వన్నెకుల క్షత్రియ కుటుంబానికి, అలాగే నిరుపేదలకు అండగా అందుబాటులో ఉంటానని రష్ అధినేత,ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. ఆదివారం ఆయన శ్రీకాళహస్తి మండలం తిరుమంజనం వారి కండ్రిగలో ఓ కుటుంబానికి సిపాయి భరోసా సహాయాన్ని అందించారు. ఈ గ్రామానికి చెందిన నత్తం కృష్ణారెడ్డి హఠాన్మరణం చెందారు. దాంతో ఆ కుటుంబానికి యజమాని చనిపోవటంతో వారికి ఆధారం లేకుండా పోయింది. ఈ సమస్యను గుర్తించిన డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మానవతా దృక్పథంతో గ్రామానికి చేరుకొని భార్య నత్తం స్వర్ణ, కుమారులు నత్తం బాలముని, గోపాల్‌లను పరామర్శించారు.వారికి ధైర్యం చెప్పారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సామాజిక పరంగాను, వైద్యరంగంలో ఆదుకునే అవకాశం భగవంతుడు కల్పించాడన్నారు. తన శక్తి మేరకు పేదలకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందించుటలో ముందుంటానని వివరించారు. రాబోవు సార్వత్రికఎన్నికల్లోబియ్యపుమధుసూదనరెడ్డినిగెలిపించాలనిఅలాగే రాష్ట్రంలో మళ్ళీ మళ్ళీ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని అందుకు సహాకరించాలని పిలుపు నిచ్చారు. వడ్లతాంగళ్ బాలాజి ప్రసాద్‌రెడ్డి, రత్నం రెడ్డి,భరత్‌రెడ్డి, మురళీకృష్ణారెడ్డి,మునిరామరెడ్డి, వెంకటరెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

## తేదేపా సీనియర్ నేత మృతి

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పులివర్తి సుధారెడ్డి

తిరుచానూరు, జనవరి 21, ప్రభాతవార్త



తిరుచానూరు యోగిమల్లవరంకు చెందిన తేదేపా సీనియర్ నేత, మాజీ శివాలయ చైర్మన్ పుంజలి సుబ్రమణ్యం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి ఆదివారం ఉదయం యోగిమల్లవరంకు చేరుకున్నారు. సుబ్రమణ్యం మృతి దురదృష్టకరం, బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన పార్టీవదేహంపై తెదేపా పార్టీ జెండాను కప్పి ఘనంగా నివాళులు అర్పించారు.

# తిరుపతి డివిజన్

## ఆర్కే అబాకస్ విద్యార్థులకు బహుమతులు ప్రదానం

తిరుపతిరూరల్, జనవరి 21 ప్రభాతవార్త:



అన్‌లైన్ మాధ్యమం ద్వారా అబాకస్ శిక్షణ పొంది, ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ఆర్.కె.అబా కస్ చైర్మెన్ డాక్టర్ ఆర్.కె.రెడ్డి విమల ఆదివారం బహుమ తులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్.కె.రెడ్డి విమల మాట్లాడుతూ ముత్యాలరెడ్డిపల్లి కూడలిలో సీతమ్మ రోడ్డులో వున్న ఆర్.కె. అబాకస్ శిక్షణా కేంద్రంలో గత 13 సంవత్సరాలుగా ఎందరో విద్యార్థులు అఫ్‌లైన్, అన్‌లైన్ ద్వారా శిక్షణ పొంది, వారి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకున్నారని తెలిపారు. ఆర్.కె. అబాకస్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అన్‌లైన్ శిక్షణ ఇస్తూ, అందులో ప్రతిభ ప్రావీణ్యం చూపిన హైదరాబాద్‌కు చెందిన అద్విక్ అనే విద్యార్థి 3వ విభాగం నందు ప్రథమ బహుమతి అందుకున్నట్లు తెలిపారు. ప్రతిభకనబరిచిన విద్యార్థులను ఆర్.కె. అబాకస్ సంస్థ చైర్మెన్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి, అధ్యాపక బృందం బి.ప్రతాప్‌రెడ్డి అభినందనలు తెలిపి, బహుమతులు ప్రదానం చేసారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి దర్శనం అంతరం, ఆర్.కె. అబాకస్‌ను సంస్థను ప్రత్యక్ష్యం చూసామని సంతోషాన్ని వెల్లబుచ్చారు. సైన్నిక, రక్షణ రంగంలో వార్త పత్రికలు, పోలీసు రంగాలలో పనిచేసే ఉద్యోగుల పిల్లలకు, పేద విద్యార్థులకు ఫీజులో రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. తమ పిల్లలు మ్యాథ్స్‌లో ప్రతిభకనబరచటానికి అబాకస్ దోహదపడుతుందని తెలిపారు. అన్‌లైన్ శిక్షణ కోసం 9989500074, 7386502450 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## నేడు బ్రాహ్మణపట్టులో ప్రభుత్వ కార్యాలయాల సముదాయం ప్రారంభోత్సవం

తిరుపతిరూరల్, జనవరి 21 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ బ్రాహ్మణపట్టు గ్రామ పంచాయతీలో ప్రభుత్వ కార్యాలయాల సముదా యాన్ని సోమవారం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రారంభిస్తారని గ్రామ సర్పంచ్ తండ్లం నాగజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య కేంద్రం, మహిళా స్వయం సహాయక సంఘ భవనాలను మధ్యాహ్నం 12 గంటల నుండి 1:00 గంటల మధ్య ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రారంభిస్తారని వైకాపా సీనియర్ నేత సుబ్రమణ్యంరెడ్డి తెలిపారు.

## నేడు డయల్ యువర్ కమిషనర్, స్పందన

కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, జనవరి 21, ప్రభాతవార్త



డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదివారం తెలిపారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జనవరి 22వ తేది సోమవారం ఉదయం 9.30 గంటల నుండి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్ర మం అదే విధంగా అర్జీలు, పిర్యాదులు ఇచ్చేవారికి కోసం ఉదయం 10.30 నుండి స్పందన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877 - 2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చని,సద్వినియోగం చేసుకోవల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ హరిత తెలిపారు.

## లా కోర్సులో స్పాట్ అడ్మిషన్స్

తిరుపతి మహిళావర్సిటీ, జనవరి 21, ప్రభాతవార్త

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని లా విభాగం నందు ఎల్ఎల్‌బి ఐదు సంవత్సరాలు (ఏడు సీట్లు), ఎల్ఎల్‌బి మూడు సంవత్సరాలు (13 సీట్లు), ఎల్ఎల్ఎం (8 సీట్లు), రెండు సంవత్సరాల కోర్సులలో స్పాట్ అడ్మిషన్‌లు ఈ నెల 23వ తేది మంగళవారం నుండి 26వ తేది వరకు జరుగుతాయని న్యాయ విభాగపు అధిపతి తెలిపారు. ఏపిలాసెట్ - 2023, ఏపిపిజిఎల్ సెట్ - 2023 పరీక్షల్లో క్వాలిపై అయినవారు ఈ స్పాట్ అడ్మిషన్లకు అర్హులన్నారు. ఈ కోర్సులో అర్హులైన విద్యార్థినులు విద్యార్హత పత్రాలు,గుర్తింపు కార్డు, పోటోలు, ర్యాంకు కార్డు తీసుకురావాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్‌లో చేరిన విద్యార్థినులకు ఫీజు రీయింబర్స్మెంట్ లభించదు, హాస్టల్ వసతి ఉండదు.

## బిసిల అభివృద్ధి కోసం టిడిపిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్

నారాయణవనం, జనవరి 21 ప్రభాతవార్త :



రాష్ట్రంలోని వెనుకబడిన తరగతు(బిసి)ల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహయాదవ్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని బిసికాలనీలో ఆదివారం మధ్యాహ్నం జయహో బిసి కార్యక్రమం మండల టిడిపి అధ్యక్షులు పి గిరిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహయాదవ్, సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జ్ హెచ్ హెలెన్ హేమలత, మాజీ ఎమ్మెల్యే హెచ్ హేమలత, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మునస్వామియాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి వెన్నుముక లాంటి వారు బిసిలన్నారు. బిసిలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందన్నారు. గతంలో బిసిలు అభివృద్ధి చెందారంటే అధి కేవలం తెలుగుదేశం పార్టీనే అని కొనియాడారు. ఎన్నికల్లో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుని, సత్యవేడు ఎమ్మెల్యేగా హెలెన్ హేమలతను భారీ మెజారిటీతో గెలపిద్దామన్నారు.బిసిసెల అధ్యక్షులు రుద్రకోటి సదాశివం, పరందా మయ్య, దయానిధి, శివకుమార్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, నాయకులు కెఎస్‌రవి, రమేష్‌బాబు, కంద స్వామి నాయుడు, కందస్వామిమొదలియార్, సి బాబు, కుమార్, శరవణ, లక్ష్మణన్, ఆలీ,లోకయ్య, సివాసుదేవయ్య, కెవాసుదేవన్, నాయకులు, కార్యకర్తలు, కుటుంబసాధికారికసభ్యులు అందరు పాల్గొన్నారు.

## లోకా ఫౌండేషన్ కార్యాలయంలో

అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారం

వరదయ్యపాలెం, జనవరి 21, ప్రభాతవార్త

అయోధ్య రామాలయం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఈ నెల 22వ తేదిన ఏకం ఆధ్వర్యంలో వరదయ్యపాలెం మండలం గోవర్ధనపురం లోకా ఫౌండేషన్ కార్యాలయం ఆవరణంలో అయోధ్య రామ మందిరం ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం శుభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు లోక ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ దాసాజి, జనరల్ మేనేజర్ సునీల్ జీ మీడియా మిత్రులకు ఆహ్వానం తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రసాదం వితరణ రాములవారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం ఆరు గంటలకు పురోహితులచే పూజా కార్యక్రమం, దీపారాధన ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందన్నారు.అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ఎన్నికల్లో వైసీపీదే గెలుపు - బియ్యపు పవిత్రరెడ్డి

రేణిగుంట, జనవరి 21 ప్రభాతవార్త:



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహ న్‌రెడ్డి విజయకేతనం ఎగురవేస్తారని వైసీపీ మండల ఇన్‌చార్జి పవిత్రరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని అత్తూరు పంచాయతీలో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమంలో పవిత్రరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాబలం ఉన్న నేతలను ఓడించడం ఎవరికి సాధ్యం కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మధుసూదన్‌రెడ్డి, ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి మరల అధికారంలోకి వస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నేత జువ్వల దయాకర్‌రెడ్డి, అత్తూరు సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, జానకిరామ్‌రెడ్డి, బాబు, మునిరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముస్లిం పెళ్లి కుమార్తెకు మేనమామ సాంగ్యం

రేణిగుంట, జనవరి 21 ప్రభాతవార్త:

రేణిగుంట పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ యువతి వివాహం సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మేనమామ సాంగ్యంగా సమకూర్చిన బీరువా, డబుల్ కాట్ మంచం, బెడ్‌లను వైసీపీ మండల ఇన్‌చార్జి పవిత్రరెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నేతలు పవిత్రరెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్య క్రమంలో రేణిగుంట సర్పంచ్ నాగేషం, వైసీ పీ ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖాదిర్, పట్టణ వైసీపీ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు రఫీ ఉల్లా, వైసీపీ సీనియర్ నేత విశ్రాంత రైల్వే ఉద్యోగి జాన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.


**SRI VENKATESWARA COLLEGE OF LAW**

(Affiliated to S.V.University,Tirupati)Tanapalli Cross, TIRUCHANOOR ROAD, TIRUPATHI-517 503, Ph.No.0877-2238485 www.svcollegeoflaw.com

**ADMISSION NOTIFICATION 2023-2024**

3/5 Year LLB SPOT (CATEGORY-A) / MANAGEMENT QUOTA (CATEGORY-B)

| Sl. No. | Course | Intake Seats | Reported | Vacant Seats for Spot Admission | Vacant Seats For Management Quota |
|---|---|---|---|---|---|
| 1 | 3 Year LL.B | 264 | 14 | 202 | 48 |
| 2 | 5 Year LL.B | 132 | 01 | 107 | 24 |

Filled in Applications along with copies of relevant original certificates and Processing Fees for Qualifies in Lawcet -2023 Rs.1000/- & for not qualifies/ not appeared in Lawcet-2023 Rs.1600/- in cash may be submitted in the college office in person on any working day between 10.00a.m to 5.00p.m or sent by post on or before **31.01.2024.**

The Admissions for Spot left over/ Unfilled Vacancies of 3/5 Year LL.B courses and Management Quota seats under Category-A & B Admissions shall be made on merit basis as per the Guidelines and schedule given by A.P.S.C.H.E for admissions, and rules of reservations category wise prescribed by Govt. of Andhra Pradesh.

For details of admission procedure please visit http://sche.ap.gov.in or www.apsche.org

**"It should be noted that the candidates who are admitted under Spot Admissions of any category shall not be eligible for Jagananna Vidya Deevana and Jagananna Vasati Deevana scheme Scholarships/ Tuition Fee Re-imbursement".**

NOTE:- 10% Reservation to E.W.S included – Eligible candidates may apply.

PRINCIPAL

# బిసిలకు అండగా నిలుస్తోంది తెదేపానే..

## కుప్పంలో జయహో బిసి బహిరంగసభలో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్


జయహో బిసి బహిరంగసభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, జనవరి 21 ప్రభాతవార్త

రాష్ట్రంలోని బిసిల సాధికారత గురించి సిఎం జగన్ మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లేనని ఎమ్మెల్సీ, కుప్పం తెదేపా సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం కుప్పంలో జరిగిన జయహో బిసి బహిరంగసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సిఎం జగన్ నోరు తెరిస్తే నా బిసిలు, నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా మైనార్టీలు అంటున్నారని వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రంలో 74మంది బిసిలను ఊచకోత కోసి చంపేశారన్నారు. ఐదువేల మంది బిసిలపై దాడులు, కేసులు నమోదు చేశారన్నారు. రేపల్లెలో తన అక్కను వేధిస్తున్న వైఎస్సార్సీ నేత వెంకటరెడ్డిని ప్రశ్నించిన అమరనాథ్‌గౌడు (15) అనే బాలుడ్ని పెట్రోల్ పోసి నిప్పంటించి చంపలేదా అని ప్రశ్నించారు. మాజీ సిఎం చంద్రబాబునాయుడు సైతం బిసిలు వెనుకబడిన వర్గాలు కాదని వెన్నముక అని భావించి బిసిలకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రా ష్ట్రంలో 16 యూనివర్సిటీల్లో బిసిలకు కేవలం ఒక వి.సి. పోస్టు మాత్రమే కేటాయించారన్నారు. రాష్ట్రాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు పంచుకుని దోచుకుంటున్నారని విమర్శించారు. కుప్పంలో డెబ్బైశాతం దాకా బిసిలు ఉన్నారని ఈ ప్రాంత అభివృద్ధి కోసమే చంద్రబాబునాయుడు కుప్పం వచ్చారన్నారు. కుప్పం గురించి దేశంలో మాట్లాడుతున్నారంటే అందుకు చంద్రబాబే కారణమన్నారు. కుప్పంలో చంద్రబాబు అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్సీ భరత్ చెబుతుంటారని ఎవరు కుప్పాన్ని అభివృద్ధి చేశారో కుప్పంలో ఉన్న శిలాఫలకాలే జవాబు చెబుతాయన్నారు. కుప్పం ప్రజలు ఓడిపోయే అభ్యర్థికి కాక ముఖ్యమంత్రి అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. కుప్పంలో ఈసారి చంద్రబాబుకు లక్ష మెజార్టీ సాధనకు బిసిలు కృషి చేయాలని కోరారు. తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ బిసిలకు రాజకీయ గుర్తింపు తెచ్చింది దివంగత ఎన్టీఆర్, చంద్రబాబునాయుడేనన్నారు. బిసిలకు అన్ని విధాలా అండగా ఉన్న పార్టీ తెదేపాయేనన్నారు. కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల తలరాతలు రెండునెలల్లో మారుతుందని మరలా రామరాజ్యం వస్తుందన్నారు. సమావేశంలో కుప్పం ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, నేతలు సాంబశివం, మునిరాజు, శాంతారాం, రాజ్‌కుమార్, కాణిపాకం వెంకటేష్, మురళి, మణి, సతీష్, దాము, ఈశ్వర్, రామచంద్ర, నరేష్, రాజగోపాల్, రవి,వేలు, ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.

## సదుమమ్మ అమ్మవారికి మంత్రి పెద్దిరెడ్డి సారె

సదుం,జనవరి 21 ప్రభాతవార్త



మండల పరిదిలోని యర్రాతివారిపల్లెలో వెలసిన సదుమమ్మ ఆలయంలో ఆదివారం జాతర నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం అమ్మవారి ఆలయంలో గ్రామంలోని మహిళలు అంతా కలిసి మారు పొంగళ్లు పెట్టారు. మంత్రి పెద్దిరెడ్డి కుటుంబసభ్యులు అమ్మవారికి కొత్తబట్టలు,సారె పెట్టడంతో పాటు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె శాసనసభ్యులు ద్వారకనాథరెడ్డి, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, మండల వైకాపా నాయకులు పలువురు పాల్గొన్నారు. సాయంత్రం అమ్మవారికి పుష్ప పల్లకి సేవ నిర్వహించారు. వివిధ రకాల వాయిద్యాల నడుమ, బాణాసంచా వెలుగుల్లో గ్రామంలోని అని ్న వీధులలో ఊరేగింపు చేశారు. పెద్దిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచి కళావతి, యండపల్లె మణి,సురేంద్రరెడ్డి, చెరకుద్వారక, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌విబిసి చైర్మన్‌ను పరామర్శించిన వేమిరెడ్డి

వెంకటగిరి, జనవరి 21 ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యకులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎస్వీబిసి చైర్మన్, ఎస్‌విబిసి చైర్మన్ సాయి కృష్ణ యాచేంద్ర పరామర్శించారు. వెంకటగిరిలోనే రాజాల భవనానికి వచ్చి సాయికృష్ణను రాష్ట్ర సభ్యులు వేమిరెడ్డి ఆదివారం కలిశారు. ఆయన యోగక్షేమాలు తెలుసుకుని ఆరోగ్య వివరాలపై ఆరా తీశారు. యాచేంద్రకి భగవంతుడి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వెంకటగిరి కోట అంతా కలియదిరిగారు. ఆయన వెంట పార్టీ జిల్లా ట్రెజరర్ కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, వైసిపి నాయకులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి సదస్సులో సురేష్

శ్రీకాళహస్తి, జనవరి 21 ప్రభాతవార్త



శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర స్థాయి సాంఘిక శాస్త్ర విద్యావైజ్ఞానిక సదస్సులో ఊరందూరు ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కూనాటి సురేష్‌ను ఆంధ్రప్రదేశ్ పరీక్షల విభాగం సంచాలకులు దేవానందరెడ్డి ఘనంగా సత్కరించి అభినందన పత్రాన్ని అందించారు. ఆరో తరగతి నుంచి 9వ తరగతి వరకు సాంఘికశాస్త్రంలో అన్ని పాఠాలకు పవర్ పాయింట్లను తయారు చేసినందుకు డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తున్నందుకు ఆయన్ను అభినందించారు. 26 జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులు ఈసమావేశంలో వందలాదిమంది పాల్గొన్నారు. ఈసందర్భంగా సురేష్‌ను పలువురు అభినందించారు.

## సౌరవిద్యుత్ వినియోగంతో
# విద్యుత్‌బిల్లుల సమస్య తగ్గించుకోండి

తిరుపతి,జనవరి 21ప్రభాతవార్త:



ఆధునిక సమాజంలో అభివృద్ధి చెందిన సాంకేతికతపరిజ్ఞానంతో సూర్యకాంతినుండి శక్తినివిద్యుత్‌గా మార్చే విషయంపై ప్రజలు అవ గాహన కల్గించు కుంటే, విద్యుత్ బిల్లుల సమస్య తగ్గించుకోవచ్చని ప్రగతి పవర్ సొల్యూషన్స్ తిరుపతిశాఖ ప్రతినిధులు తెలిపారు. ఇందుకు ఆయా అవసరాల మేరకు అద్దా లు, సౌర ట్రాకింగ్ వ్యవస్థలు ఏర్పాటుతో విద్యుత్ వనరుగా వినియోగించుకునే వీలుకలుగుతుం దన్నారు. భవనాలకు అమర్చే సౌరవిద్యుత్ పరికరాలు దాదాపు సగంపై కప్పుమాత్రమే వాతావరణ మార్పులను పరిమితం చేసి తక్కువ కార్బన్ పవర్ సిఫార్సు చేయబడుతుందన్నారు. సూర్యుని స్థానాన్ని అనుసరించే కాంతివిపీడనం ఉపయోగం సౌరశక్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. సోలార్ ప్యానెల్‌కు అనువైన భూమిపై దీన్ని ఏర్పాటుచేసుకోవచ్చు. సౌరఫలకాలకు పైకప్పులు అనువైన ప్రదేశంగా, దీనివల్ల వినియోగదారులు నేరుగా తమ ఇళ్ళనుండి శక్తిని సేకరించవచ్చన్నారు. సూర్యకాంతి తీవ్రతతో హెచ్చుతగ్గులకు లోనయ్యే డైరెక్ట్ కరెంట్ (డిసి)శక్తిని ఉత్పత్తి చేస్తుంది. ఉపయోగం కోసం ఇది సాధా రణంగా ఆల్టర్నేటింగ్ కరెంట్ (ఎసి)కిమార్చడం అవసరం ఉంటుంది. అనేకచోట్ల నివాస పివి వ్యవస్థలు అందుబాటులో ఉన్న చోట గ్రిడ్‌కు అనుసంధానించబడి ఉంటాయి. 2022-2027 మధ్య చాలా కొత్త పునరుత్పాదక సామర్థ్యం సౌరశక్తిగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. రోజువారీగా ఆయా ప్రాంతాల్లో ఉత్పత్తి అయిన సౌరవిద్యుత్ వినియోగం లేకపోయినా తిరిగి ఆ విద్యుత్‌ను అవసరమైన సమయంలో వినియోగించుకునేలా కూడా పరికరాలు అమరిక ఉంటుందని ప్రగతిపవర్ సొల్యూషన్స్ ప్రతినిధులు తెలిపారు. తిరుపతి,చిత్తూరు జిల్లాల్లో సౌరవిద్యుత్ వినియోగంపై ప్రజలు ఇప్పుడిప్పుడే అవగాహన కల్పించుకుంటున్నారని, ఈ సేవలకోసం తిరుపతిలోని రామానుజకూడలి సమీపంలో ఉన్న ప్రగతి పవర్ సొల్యూషన్స్ కార్యాలయంనుగానీ, 9701426440,9701461156,9966553069 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ఇది ఇంటింటికి బొజ్జల లేక విజయోత్సవ ర్యాలీనా!

### శ్రీకాళహస్తి నియోజవర్గ తెదేపా ఇన్‌చార్జ్ సుధీర్‌రెడ్డి

ఏర్పేడు, జనవరి 21, ప్రభాతవార్త:



ఇంతమంది తెదేపా అభిమానులను చూస్తుంటే ఇది బొజ్జల ఇంటింటికి బొజ్జల కార్యక్రమమా, లేక విజయోత్సవ ర్యాలీనా! అనే విషయం నాకు అర్థం కావట్లేదని శ్రీకాళహస్తి నియోజవర్గ తెదేపా ఇన్‌చార్జ్ బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పేడు మండలంలోని యండి పుత్తూరు గ్రామంలో ఇంటింటికి మీ బొజ్జల అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని యువకులంతా ఘనంగా ఆయనకు స్వాగతం పలకడమే కాకుండా భారీ ఎత్తున బైకు ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మా తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చేసిన సేవలను మండలంలోనే ప్రజలంతా గుర్తు పెట్టుకున్నారని, అందువల్లనే నాకు ఇంతటి ఆధరాభిమానాలు దక్కాయని ఆనందం వ్యక్తం చేశారు. ఎల్లప్పుడు ప్రజలకు సేవ చేయాలనే తప్ప వేరే ఆలోచన నాకు గాని, మాకుటుంబానికి లేదని తెలిపారు. మొన్న బొజ్జల రిషితా రెడ్డి బొజ్జల ఇంటింటికి బొజ్జల అనే కార్యక్రమం నిర్వహిస్తుండగా, కొంతమంది వైసిపి అకతాయిలు అవమానించే చేష్టలు చేశారు. ఇలాంటి పరిస్థితి మరొకసారి ఎదురైతే రాబోయే 75 రోజుల్లో ఎవరూ మిగిలి బయట పడరని వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని మార్కెట్ యార్డు డైరెక్టర్, మండల వైసిపి ప్రెసిడెంట్ సుబ్రమణ్యం యాదవ్,ఆయన అనచరులు వైసిపి సభ్యులు 200 మందితో కలసి తెదేపా చేరి పసుపు కండువాలను వేసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు నైనారు పొన్నారావు, మాజీ జడ్పీటీసి సభ్యుడు పేరం ధనంయనాయుడు, చెవిరెడ్డి శివాజీరెడ్డి, రెడ్డివారి గురవారెడ్డి, కందాటి శివశంకర్‌రెడ్డి, బాలాజినాయుడు,సూరినాయుడు తదితర తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డికి పోలేరమ్మ ప్రసాదం అందజేత

వెంకటగిరి, జనవరి 21, ప్రభాతవార్త



రాజ్యసభ సభ్యులు, వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయి రెడ్డి కలిసి వెంకటగిరి గ్రామ శక్తి స్వరూపిణి పోలేరమ్మ అమ్మవారి ప్రసాదాలు నూతన క్యాలెండర్‌ను వైసిపి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అందజేసారు. సిఎం జగన్మోహన్ రెడ్డి పోలేరమ్మ జాతర రాష్ట్ర పండుగ చేసిన మొట్టమొదటిసారిగా ప్రత్యేకంగా క్యాలెండర్లను ప్రసాదాలను రాంకుమార్ రెడ్డి తయారు చేయించారు. పోలేరమ్మ క్యాలెండర్లను ప్రముఖులకు రాంకుమార్ రెడ్డి అందజేశారు. ఇందులో భాగంగా విజయసాయి రెడ్డికి కూడా ప్రసాదాలను క్యాలెండర్‌ను అందజేసారు. విజయసాయిరెడ్డి ఘనంగా సత్కరించారు. గూడూరు డివిజన్ రాజకీయాలపై విజయసాయి రెడ్డి రాంకుమార్ రెడ్డితో చర్చించారు. వెంకటగిరిలో జరిగిన చంద్రబాబు నాయుడు రా కదలిరా బహిరంగ సభ అటర్ ఫ్లాప్ అయిందని విజయసాయి రెడ్డికి రాంకుమార్ రెడ్డి వివరించారు. ప్రజలు లేకుండానే చంద్రబాబు నాయుడు ప్రసంగించారని చెప్పినట్లు తెలిసింది. ఇరువురు పలు రాజకీయ అంశాలను చర్చించారు.

# కలసికట్టుగా ఇంటింటికి 'దేశం' కార్యక్రమం



చిత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త: చిత్తూరు అసెంబ్లీ స్థానం నుండి తెలుగుదేశం అభ్యర్థులుగా పోటీ చేయడానికి సిద్ధమైన ఆశావాహులు అందరు ఆదివారం కలసికట్టుగా మాజీ ఎమ్మెల్యే బిఎన్.రాజసింహులు ఆధ్వర్యంలో మురకంబట్టు, దొడ్డిపల్లిల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చిత్తూరు నియోజకవర్గ తెలుగుదేశం కో-ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు ఆధ్వర్యంలో ఎన్నికల్లో పోటీ పడుతున్న ఆశావాహులు మాజీ మేయర్ కఠారి హేమలత, కాజూరు బాలాజీ, జిల్లా తెలుగుదేశం ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, సిఆర్ రాజన్, గురజాల జగన్మోహన్‌నాయుడులు, తెలుగుదేశం నాయకులు డికె బద్రినాథ్, సిఎంటి త్యాగరాజన్, ఆరణి కవిత, మోహన్‌రాజ్, దయారాంలు మురకంబట్టు వినాయకస్వామి దేవాలయం, దొడ్డిపల్లి సప్తకనికలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమైన తెలుగుదేశం ఆశావాహులు ఇంటింటికి వెళ్ళి తెలుగుదేశం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ కఠారి హేమలత, కాజూరు బాలాజీ, చంద్రప్రకాష్, సిఆర్ రాజన్, గురజాల జగన్మోహన్‌నాయుడులు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి అధికారం అప్పగిస్తే ప్రజల కష్టాలు తీర్చడానికి సిఎం చంద్రబాబునాయుడు చర్యలు తీసుకొంటారన్నారు. ప్రస్తుత అధికార వైకాపా ప్రభుత్వం రాష్ట్రంను సర్వనాశనం చేసిందని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల కంటే ఎక్కువ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దయారాం, ఆరణి అనిత, తెలుగుదేశం నాయకులు రాజేష్, మేషక్, నౌషాద్, ఫిరోజ్‌ఖాన్, పీటర్, జాఫర్, ఈశ్వర్, శంకర్, దుర్గ, శశికర్‌బాబు, యశ్వంత్, ఉదయ్‌కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం
### - ప్రభుత్వ సలహాదారు జ్ఞానేంద్రరెడ్డి

పెనుమూరు, జనవరి 21 ప్రభాతవార్త:



మానసిక ఉల్లాసం, దేశ ధారుడ్యానికి క్రీడలు ఎంతో అవసరమని ప్రభుత్వ సలహాదారులు మహాసముద్రం జ్ఞానేంద్రరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పులిగుండు వద్ద జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన జట్టుకు ఆయన బహుమతులు అందజేశారు. ఇక్కడ వైఎస్ఆర్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంక్రాంతి నుండి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం జరిగిన ఫైనల్‌లో వి.ఆగ్రహారం జట్టు గుంటిపల్లి జట్లు తలపడ్డాయి. వి.ఆగ్రహారం జట్టు విజేతగా నిలిచింది. ఆ జట్టుకు 35 వేల రూపాయల నగదు, ప్రసంశాపత్రాలను జ్ఞానేంద్రరెడ్డి అందజేశారు. రన్నర్స్‌గా నిలిచిన గుంటిపల్లి జట్టుకు 17,500 రూపాయలు, ప్రసంశాపత్రాలను ఎంపిపి హేమలత సురేష్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహాసముద్రం ప్రతాప్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, షణ్ముగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్ల ప్రమేయంతోనే 2019లో చెవిరెడ్డి విజయం

### పులివర్తి నాని

చంద్రగిరి, జనవరి 21 ప్రభాతవార్త:



2019 ఎన్నికలలో దొంగ ఓట్ల ప్రమేయంతోనే ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయం సాధించినట్లు టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఆదివారం (చంద్రగిరి పోలీసులకు) ఎస్ఐ రవీంద్రనాథ్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన తహశీల్దార్ల లాగిన్లు, తిరుపతి అర్బన్ తహశీల్దార్ లాగిన్, ఆర్‌డిఓ (ఏఈఆర్‌ఓ, ఈఆర్‌ఓ) లాగిన్లలో ప్రైవేటు వ్యక్తులతో దొంగ ఓట్లను చేర్పించినట్లు ఆరోపించారు. ఇందుకు తగిన సాక్ష్యాధారాలు వున్నట్లు తెలిపారు. దొంగ ఓట్ల అంశంపై కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమీషనర్లతో పాటు పోలీసులకు, జిల్లా కలెక్టర్‌కు, సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. 2019 నాటి పంథాను ఉపయోగించి ఎన్నికలలో విజయం సాధించాలని ఎంఎల్ఏ చూస్తున్నట్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, నాయకులు గౌస్‌భాషా, వీరంగారి రమేష్ రెడ్డి, సక్కుర్ ధనంజయ రెడ్డి, కన్నయ్య నాయుడు, గిరిధర్ రెడ్డి, పులికంటి మోహన్ రెడ్డి, ఏజిపల్లి బాల, శానంబట్ల తులసి రెడ్డి, కాపువీధి సునీల్, కాపువీధి తులసి, దోర్నకంబాల మహేష్ రాయల్, చెంగ్రాయలు ఆచ్చారి, రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి, మండలం లోకేష్ రాయల్, మంగాపురం భాస్కర్, బెల్లంకొండ రమేష్ రాయల్, శంకర్, రాయలపురం సురేష్, రామారావులు పాల్గొన్నారు.

## ఘనంగా పశువుల పండుగ

సదుం, జనవరి 21 ప్రభాతవార్త:

మండల పరిదిలోని నడిగడ్డ, వేణుగోపాలపురం, తిమ్మానాయనపల్లె ఎగువపల్లెల్లో పశువుల పండుగను ఘనంగా ఆదివారం జరుపుకున్నారు. గతవారం రెండు గ్రామాలలో ఇరువురు చనిపోవడంతో సంక్రాంతి పండుగ నిలిచిపోయింది. ఆదివారం ఆలయాల వద్ద ప్రత్యేకంగా మహిళలు వచ్చి చల్లపోశారు. గ్రామంలో ఇళ్ల వద్ద చల్లపోసి పిల్లలను ఉత్సాహపరిచారు. గ్రామాలలోని పశువులను దగ్గరలోని చెరువులకు తోలుకుపోయి శుభ్రంగా కడిగారు. అనంతరం ఇళ్లవద్దకు వచ్చి రకరకాలు పూలు, పటాలతో అలంకరించారు. కొమ్ములకు రంగులు వేశారు. విందులు వినోదాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు వినియోగించారు. సాయంత్రం ఆయా గ్రామాల వద్ద ఉన్న చిట్లాకుప్పల వద్దకు పశువులును తోలుకుపోయారు. కొద్దిసేపు పశువులను బెదిరించారు.అనంతరం కాటమరాజుకు పూజలు చేసి చిట్లాకుప్పకు నిప్పు పెట్టారు. పశువులను చిట్లాకుప్పకు చూపించి ఇళ్లకు తోలుకు వచ్చారు. ఈకార్యక్రమాల్లో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు అమరావతిపుట్రాజు, కొఆప్సన ్ మెంబరు ఇమ్రాన్, పెద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి,వైకాపా నాయకులు మధుసూధనరెడ్డి, దండు సురేంద్ర,బోయకొండ,గోపి,వేణు, సోమశేఖర్,పురుషోత్తంరెడ్డి, యల్లారెడ్డి, అమ్మగారిపల్లె రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుయువత వినూత్న నిరసన



తిరుపతి,జనవరి 21ప్రభాతవార్త:

తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో వైసిపి నాయకులు, ఎమ్మెల్యేలు దొంగ ఓట్లు ఇష్టానుసారంగా నమోదు చేశారని, దొంగ ఓట్లతో వైసిపి నాయకులు గెలవాలని చూస్తున్నారని తెలుగుయువత నాయకులు మండిపడ్డారు. దొంగ ఓట్లు భారీగా నమోదు చేయడం, అడ్డదారిలో గెలవాలని చూడటం నిరసిస్తూ దొంగ ఓట్లు తొలగించాలని డిమాండ్‌తో తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు, టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ నాయకుడు హేమంత్‌రాయల్, రాష్ట్ర అదికారప్రతినిది పెరుమాళ్ మధుబాబు, రాష్ట్ర కార్యదర్శి ఆర్‌పి శ్రీనివాసులు,తోటవాసు, కరణం సందీప్, గాంధీ విగ్రహం వద్ద ఆదివారం ఉదయం కళ్ళకు నల్లరిబ్బన్లు కట్టుకుని వినూత్నరీతిలో నిరసన తెలిపారు.

## ఆత్మీయ కలయికలో అనుహ్యా స్పందన

తిరుపతిరూరల్, జనవరి 21 ప్రభాతవార్త:



చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా ఆత్మీయ కలయిక పేరుతో ఓబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ చేపట్టిన కార్యక్రమాన్ని ఆత్మీయుల నుండి అనుహ్యా స్పందన లభిస్తుందని తెలిపారు. ఆత్మీయ కలయకలో భాగంగా ఆదివారం బిటిఆర్ కాలనీ, రణధీరపురం, కుంట్రపాకం గ్రామ పంచాయతీలలో బడి పర్యటించారు. నూతన సంవత్సరం, సంక్రాంతిని పురస్కరించుకుని నియోజకవర్గం వ్యాప్తంగా వున్న ఆత్మీయులకు స్వీట్స్, క్యాలెండర్స్‌ను పంపిణి చేసారు. సేవ చేయాలనే తలంపుతోనే రాజకీయాల్లోకి వచ్చానని, టిడిపి ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయిస్తే చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగుతానని, లేని పక్షంలో స్వతంత్ర అభ్యర్థిగానైన పోటీ చేస్తానని తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలిపిస్తే....చంద్రగిరి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేసారు.



## అమ్మవారిని దర్శించుకున్న సినీనటి శ్రీయ

తిరుచానూరు, జనవరి 21, ప్రభాతవార్త

తిరుచానూరు పద్మావతి అమ్మవారిని తెలుగు చిత్ర సినీ నటి శ్రీయ దర్శించుకున్నారు. ఆమెను ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసారు. అనంతరం ఆశీర్వాద మండపం వద్ద సూపరింటెండెంట్ శ్రీవాణి ఆమెకు తీర్థప్రసాదాలు అందజేసారు. అనంతరం ఆలయ వెలుపల ఆమెతో ఫోటోలు దిగేందుకు పలువురు స్థానికులు, యాత్రికలు, టిటిడి అధికారులు ఆశక్తి చూపారు.

## "రామా సీతారామా.... రాముని భజనసేయవే మనసా"

తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:



లోక సంక్షేమాన్ని కాంక్షిస్తూ వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ నాదనీరాజనం వేదికపై ఆదివారం ఉదయం 6వ విడత అయోధ్యకాండ అఖండపారాయణం భక్తులను హేరెత్తించింది.ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు నిరవధికంగా ఈ కార్యక్రమం సాగింది. రామాసీతారామా....రాముని భజనసేయవే మనసా అంటూ శ్రీనివాస్ బృందం ఆలపించిన నామసంకీర్తనలతో తిరుమల పులకించింది.

## బిసిలకు రాజ్యాధికారం కల్పించండి!



తిరుపతి,జనవరి 21ప్రభాతవార్త:

జనాభాలో 50 శాతం ఉన్న బిసిలకు ఆత్మగౌరవం, రాజ్యాధికారం,సామాజిక న్యాయం కావాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్రావు డిమాండ్ చేశారు. బిసి కులాలపై ఆధిపత్య కులాలు దౌర్జన్యాలు, దాడులు, అత్యాచారాలు చేస్తుంటే,ఆత్యగౌరవం కోసం పోరాడకుండా అడ్డుపడటానికి ముందుంటారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడారు. సముచిత న్యాయం కోసం పోరాటం చేయకుంటే బిసి నాయకులకు పదవులు ఊడి చరిత్ర హీనులుగా మిగిలిపోతారని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మరి క్రాంతికుమార్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు నాగరాజు గౌడ్,ప్రధాన కార్యదర్శి సోమశేఖరాచారి,జిల్లా ఉపాధ్యక్షుడు మధు మార్గాచార్యులు,నాయకులు తులసి,కిరణ్ గౌడ్,గంగూరు వాజ్‌కుమార్ గౌడ్,దినేష్,తదితరులు పాల్గొన్నారు.



# బాలాజీ పాలడెయిరీ మురికినీటి కాలుష్యం

## -నివాసప్రాంతాల్లో పేరుకుపోయిన వ్యర్థాలతో దుర్గంధం

తిరుపతి, జనవరి 21ప్రభాతవార్త:

తిరుపతి నగరశివార్లలోని గాంధీపురం పంచాయతీలోని బాలాజీ పాలడైరీ (శ్రీజడైరీ)వ్యర్థాలు జర్నలిస్ట్ కాలనీని కాలుష్యంతో నింపేస్తోంది. పాలడైరీ నుండి విడుదలయ్యే రసాయనాలు కలసిన మురికినీటివ్యర్థాలు సమీపంలోని జర్నలిస్టుకాలనీలోకి వదలిపెట్టేస్తుండటంతో దుర్గంధంగా మారింది. ఏకంగా పాలడైరీ నుండి మురికినీరు విడుదల చేస్తుండటంతో సమీపంలోని జర్నలిస్ట్ కాలనీలో ఉన్న స్థలాల్లోకి, ఇళ్ళలోకి ఈనీరు చేరి అస్తవ్యస్థంగా తయారైంది. దుర్వాసన, దుర్గంధం వెదజల్లుతున్న ఈ నీటిలో అడుగు పెట్టలేని దుస్థితిలో నివాసముంటున్న కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాక కాలుష్యంబారిన గురై అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉంది. పాలడైరీ నుండి మురికినీటిని కాలనీలోకి విడుదలచేయకుండా గతంలోనే పలువురు జర్నలిస్ట్‌ల విజ్ఞప్తితో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి, కాలుష్యనియంత్రణమండలి అధికారులు పాలడైరీ అధికారులకు సూచనలు చేశారు. మురికినీటిని కాలనీలోకి వదలకుండా మరోవైపు మళ్ళించేలా చూడాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేశారు. అయినా పాలడైరీ అధికారులు మాత్రం ఇవేమీ ఖాతరుచేయలేదు. పాతసమస్యను పునరావృతం చేస్తూ యధేచ్ఛగా డైరీనుండి వచ్చే రసాయనాల నీటిని జర్నలిస్టుల కాలనీ స్థలాలు, ఇళ్ళలోకి వదలిపెట్టేస్తున్నారు. ఇప్పటికే ఈ సమస్య



తీవ్రతపై పలుమార్లు విన్నవించినా పట్టించుకోకపోవడం పై అసహనం చెందుతున్నారు. వ్యర్థాలు కలిసిన నీరు వల్ల గోడలు దెబ్బతినడమేగాకుండా నీరు కలుషితమై పోయిందని, దీనివల్ల రోగాలు ప్రబలే ప్రమాదం వుంది. ఇప్పటికైనా పాలడైరీ అధికారులు చర్యలు తీసుకుని వ్యర్థాల మురికినీరు జర్నలిస్టుకాలనీలోనికి రాకుండా చూడాల్సి ఉంది.